శ్రీ సీతారామ శతకము

Slno 298

13257

శ్రీ సీతారామ శతకము.

———(౦)———

పద్యగ్రంథము

కృష్ణాజిల్లా కొలాపట్టణ నివాసుండును

ఆలా మాణిక్యాఖ్యుని జ్యేష్ఠపుత్రుండును

అగు

ఆలా నగరయాఖ్యునిచే

రచియింపఁబడి

బెజవాడ దుర్గా ముద్రాక్షరశాల యందు

ముద్రింపఁబడియె.

1910 సం॥

దీనివెల 0—1—0.

S/no 298
725
1918/12

శ్రీరామచంద్రపరబ్రహ్మణేన

శ్రీ సీతా రామ శతకం

———:(౦):———

శా॥ శ్రీభూపుత్త్రి నిజాంకపీఠమున సంసేవింపఁగాఁ దమ్ములున్
శోభాయుక్తముతోడఁ జామరములన్ జోద్యంబుగా వీవ మో
దాభావంబున నాంజనేయులును పాదాంభోజముల్ యొత్త ని
త్యాభోగంబులు నిచ్చి బ్రోవుము సీతారామచంద్రప్రభో॥ 1

శా॥ వందారిందిరమానసాబ్జభ్రమరా వాస్తోత్రసేవితా
ఛందంబుల్ వరకావ్యశాస్త్రములు నాచందంబు నే నేరఁగో
విందా నిన్ను భజింప వాసిజెడు నే వేరొండు భావించి నా
దంబున్నవ్వినఁ నేమి నాకు నిల సీతారామచంద్రప్రభో॥ 2

—॥ మెప్పుల్ జెప్పియు గొప్పకప్పములు మేల్ మేమాచులన్ బొందఁగా
జెప్పన్ మున్ను మునీశులాశ్రితుల నాజేజేల రక్షించి నా
డప్పాయంబును జెప్పగొప్పగను నిండాభ్రాంతిచే వేడఁగన్
తప్పుల్ యున్నను యేమి తక్కువగు సీతారామచంద్రప్రభో॥ 3

శా॥ రారా రాజకుమార ధీర రఘువీరా సారశౌర్యోదయా
మారాకార, సురారిజైత్ర, హరి, నామంబైన పాటింపవా
నోరూరంగఁ దలంతు రాత్రిఁబవలున్ యోరామ యీసారిచి
త్తారాజీవమునందు నిల్పఁగదె సీతా॥ 4

శా॥ గోరాజాహి నరాది వందిత భజే గోవాహనామిత్రయో
నీరేజాయతలోచనా వినుము నే నీవాఁడ మన్నింపుమీ
ఘోరారాత్ముండనటంచు గొంచనలదుర్సూరాదులన్ యేలవా
తారానందనవంద్య బ్రోవఁగదె సీతా॥ 5

శా॥ ఆపద్బాంధవ భక్తవత్సల హరీ యంభోజనేత్రద్వయా
నీపాదంబులె నమ్మినానుగదరా నిర్వాణశ్రీతాన్పదా
కోపుండన్ దృఢపాపవర్తనుఁడ సంకోశాత్ముఁడన్ మొల్లు నా

శా॥ దైతేయాంతక నిన్ను మించిధరలో దైవంబు వేరుండునా
యేతీరన్ గనుగొంగు నిన్ను భువి నేనేమారకే నీకుప్ర
ఖ్యాతిన్ గట్టిని తీక్కొంటిం దుగో కాండంటివా పీడనో
ధాతన్ గన్న మురారి బ్రోవంగదె సీతా॥ 7

శా॥ సంసారాంబుధిలో వసు న్గినయ యో సౌందర్యమూర్తీశ్వరా
కంసారీ, హరీ, కేశవా, నరసింహా కంజాక్షసర్వేశ్వరా
హీనుం బ్రోవక బనిదే మి నన్ను గుణిలో హీనుండనో రామ వి
ద్యావంతాము నసపద్మ భృంగి నని సీతా॥ 8

శా॥ దేహాంబుద్ధిరమంచు నెంచలనే దేశాభిలాషుండనై
మోహాంబుల్ జాకి యాయపస్వలకానే సూమాతుమన్ లేక న
య్యాహాంబట్టి యు నహల్య గిరిన్ శ్రీరామనామామృతా
దాహాంగిచ్చియు దరి బ్రోవుమయ సీతా॥ 9

శా॥ కాంతీసంపన్నుపట్ని సారసభలోం గుండంగ బుట్టంబులన్
దాంతోవింతగంజిచ్చినావు రిపునిన్ దామోదరాం కేంగాచితే
పంతంబానమగన్న నా ప్రసి కల్యాణ్ బాలించి సద్ బ్రోవుమో
ఏ చింతలు బాట్ట మున సీతా॥ 10

శా॥ శ్రీవత్సస్థల కౌస్తుభాంచితధరా సేవింపరన్ భావపా
ఏకదశ సన దివ దిముండ వాణీనాధు శౌరీ, హితా
దేవా రావ నన్ను నాదలు భవద్దేవిశ్వలీలామృతా
ద్యావాంతర్లోక్యసన్ను గావగదె సీతా॥ 11

శా॥ నానాఁ తత్వ యజ్ఞాగముల నాశించిచి త్తన్వతా
వారిమానసములను నరబాదిలన్ వారించుటెవ్వారు ని
న్నేరీతిన్ గనుగొంక సహజగతిని యేమిన్కులన్ గాంతు యా
ధారంబో యయ లే నిదాని సీతా॥ 12

శా॥ చేసినవాని సేవించేయుటే సన్ ప్రసామ్యు లేదయ్యో నా
కేరీదిక్కును ధాత్రిలోపలను యింకేదారి లేదయ్యో నో
శౌరీనీచరణంబులే బ్రియముపిన్ సేవింతు వేగంబె నా
దారిద్ర్యంబెడబాపి బ్రోవుమిల సీతా॥ 1[illegible]

శా॥ రక్షా శంకర వారిజాసన సురారామాంపతీ దానవ
శిక్షా పక్షితురంగ భక్షితశిఖీ సీతాంశుబక్త్రప్రియా
చక్షుర్వృక్ష చరాన్వితాభినుత యోచందంబునన్ బ్రోవవే
దక్షాదీసజనావనాధరను సీతా॥ 14

శా॥ దుర్మార్గంబున సంచరించు జనులే దుఃఖంబులన్ లేక శ్రీ
భర్త్రాగారములోన నిత్యసుఖులై భవ్యంబుగానుందురే
కర్మంబేమి నినుందలంచి జనులై కష్టించి భేదంబులన్
ధర్మంబేబకఁ జేయువారలను సీతా॥ 15.

శా॥ రామా రాఘవ రాజభూషణహితా రాజీవపత్రేక్షణా
శ్యామాంగాధరచక్రపాణి భవనాశా సన్నసౌందర్య శ్రీ
రామా సామజరాజపోషిత యిలన్ గాపాడరా శ్రీవరా
ధామా నే నినునిత్యమున్ గొలుతు సీతా॥ 16

శా॥ యోలాజాలమిదేలఁ జాలుఁ బిలలోఁ నేలిందిఁక గీతిఁజేర్చి
లోలాకాంచన... మోగుచు నా లోపంబు నున్ని మనో
పాలా లాలితరాజ... భూపాలాగ్రణీ రామయో
త్తాలాకావరతే... సీతా॥ 17

శా॥ వాజీదాఖలు జేసితిన్ నినుకునా సాక్ష్యంబు పాలించరా
అర్జీ లిచ్చితి నీకు... సత్యాత్రయానంస్మృతిన్
నిర్జీవత్వము... విను సునాసీసన్నిధిన్ నిల్పునీ
దర్జా వింటిని భక్తవత్సలుఁడ సీతా॥ 18.

శా॥ అన్నా విన్నప మాలకించ... మున్నాగన్యపు... గా
విన్నాగాకిని...
కన్నాంచిచరిత్రంబుఁ ధన్యమను... గా... మర్యాదగా
దన్నా యూరక సంతమూనగను సీతా॥ 19

శా॥ కోల్లున్నా హృది నష్టదైన మనుమున్ కోదండపాణీహరే
విల్లున్ జేతులు మోడ్చి భృత్యునిగఁ జిన్న న్యాయమున్ దెప్పకున్
పిల్తున్ రాఘవరామ రాజవినుతా ప్రేమానుబంధంబునన్
దల్తున్ నామమనంబునన్ గనుము సీతా॥ 20

శా॥ వెంటందమ్ముఁడుఁ బత్నిరాఁగఁ జని యావీరప్రతాపంబునన్
గంటంబడ్డనిశాచరావళుల యుత్కంఠంబులన్ ద్రుంచియా
మింటన్ వారును మెచ్చ మానులను సామీ నీవెఁ రక్షించఁ నీ
దంటన్ బాయుదునే బిడౌజనుత సీతా॥ 21

శా॥ యీసంసారసుఖంబుఁ జాలుఁ నిక మీయిష్టంబు శ్రీరామయా
యాసంబుల్ బడ ద్రుంచినన్ ననుసునాయాసంబుగాఁ గాచినన్
మోసంబున్ గడుఁ జేసినన్ విడువ నీమోమైన జూపించు మీ
దాసుండంటిని వేడుకొంటిఁ గదె సీతా॥ 22

శా॥ తండ్రీయాజ్ఞను మాని వెంటఁ జని యాదైతేయులన్ ద్రుంచియా
బండ్రాయైపడియున్న గౌతమసతిన్ పాదంబుచేఁ లేపితో
దండ్రామా యని కొల్చుభక్తులను మోదంబొప్పఁ రక్షించు నా
తండ్రీ నన్నిపుడేలఁ బ్రోవవయ సీతా॥ 23

శా॥ కర్పూరంబునధూపదీప మిదుదున్ గావంగ దేనామనం
బర్పింతున్ దులసీదళంబులను మేలౌహేమపుష్పంబులన్
సర్వాభూషణవందితాంఘ్రికమలా సంసేవితాభక్తకం
దర్పన్ గన్నపిశంగచేలధర సీతా॥ 24

శా॥ అండన్ బాయక నెల్లప్రొద్దులను నయ్యా పాడఁగాలేను చే
నుండల్ ద్రిప్పుచుఁ గండ్లుమూసుకొని చేఁనుండంగ లేనైతిఁ నా
గుండెల్లోపలనుంచికొల్తు నెపుడున్ గూడంగ రానిమ్ము నీ
దండన్ జేరఁగఁ గోమలాంగధర సీతా॥ 25

శా॥ కప్పన్ మోహతమంబుఁ నింద్రియములున్ గల్లోలమై యెల్లెడన్
తిప్పల్ బెట్టెను సంసృతిన్ దవిలి యీతీరయ్యెఁ బ్రాయంబికన్
ముప్పుల్ తిప్పలు బెట్టకయ్య హరి నీమూలంబు చేఁజిక్కె నా
తప్పుల్ గాచి బిరాన బ్రోవుమిక సీతా॥ 26

మ॥ పరమానందముఁ జెందినిన్ను మదిలో భావించివైరాగ్యతన్
స్థిరమా దేహమటంచు నెంచి యిల నాస్త్రీగేహదారాసుతుల్
వరమానాభిమానముల్ వదలి నేవందారునిన్ జేతు నా
తరమా నిన్ గనఁ భక్తవంద్యధర సీతా॥ 27

శా॥ రాతిన్ నాతిగఁ జేసినావు యిల నారాత్రించరుల ద్రుంచి నం
ప్రీతిన్ రావణుతమ్ము నేలితివి నీ ప్రేమేమి సుగ్రీవునిన్
ఖ్యాతిన్ రాజును జేసినావు గ నన్ గాపాడు శ్రీరామయో
తాతన్ గన్న సరోజనాభహరి సీతా॥ 28

మ॥ పుడమిన్ బుట్టి యనేకపాట్లుబడి తాపుంఖానుపుంఖంబులన్
కడలేకన్ నిజజాయవత్సలతమిచేఁ గానంగ లేఁ డెన్నఁడున్
కడకున్ బ్రాణముఁ బోవువేళ నరుడా కష్టంబులోఁ దల్చు నా
తడవయ్యేన్ నినుగొల్తుఁ బ్రోవుమిక సీతా॥ 29

శా॥ ఫుల్లాబ్జాక్ష రమాధవా వరదయో భూతేశమిత్రా హరే
భల్లాపాణిముకుంద కేశవ ధరన్ బాంచన్యచక్రాయుధా
వల్లయితేనను గావు లేనియెడలన్ భక్తికి సదా వేడ్క నా
తల్లీ జానకినైన వేడుదును సీతా॥ 30

మ॥ వరదా దీనుని బ్రోవరా యిలను నీవార్తల్ తగన్ వింటిరా
బిరుదాపన్నులఁ గావ నీవ ధరలో పీతాంబరా వేగ దా
శరథా నాపయి నింతపంతమటరా శౌరీ ననున్ గావరా
తరమా నీసుగుణంబులెన్నఁ ఫణి సీతా॥ 31

శా॥ అప్పావొప్పులకుప్పరమ్మ యికనాయాప్తుండవైతే ధరన్
యుప్పాపాత్ముని బ్రోచుటే మగతనంబీశా మొరాలించు నేఁ
గొప్పాశన్ నినుఁ గొల్చుచుంటినిదె శ్రీగోవింద నాదాయగా
తప్పా నిన్నుఁ దలంచు మూఢునకు సీతా॥ 32

మ॥ అడియాసల్ బడి పంచ గాచినటులయ్యా చేయబోకింక నీ
పుడమిన్ యన్యులఁ జేర నిన్ను మదిలో ప్రాణంబుగా వేడెదన్
కడకున్ మెట్టులనుండు నీకరుణ నాకర్మంబెటుల్ యుండునో
తడవింకేల భజింతు దాశరథి సీతా॥ 33

శా॥ సంపాదించెడువానిఁ జూచినపుడా సంతోషముప్పొంగ
యింపారంగను జూచు చుట్టములు నాయింతుల్ సుతుల్ స్నేహితుల్
సొంపారంగ భజించి కేసుదురు తాఁ జోద్యంబుగాఁ జావఁగా
దాంపత్యంబెటుపోవునో మెఱుఁగ సీతా॥ 34

మ॥ గతజన్మంబున యేమి జేసితినొ నేఁగాఢంగ లేనైతి గా
వెతలం జెప్పను యేమి సేతువరదా వేగంబె రక్షించరా
సతిపుత్రాదులు నేననిత్యమనుచున్ సత్యంబుగాగంటి నీ
తతపాదాంబుజముల్ స్మరింతుగద సీతా॥ 35

శా॥ విద్యల్ నేర్చినవారి నేల పరులన్ వేడంగ తాఁ జేయుఁ గాఁ
చోద్యంబయ్యె నిరక్షకుక్షులకు బల్ సౌఖ్యంబు కల్పించ నీ
హృద్యంబౌ బలి నుంచి స్వర్గ పురముల్ సత్పుత్రాళి కల్పించవే
దద్యోతాన్వితరూప సీసగద సీతా॥ 36

మ॥ ఖగరాడ్వాహన పక్షపాతివనుచున్ ఖండించి నే జెప్పెదన్
పగవాడా యిల వాలి నీకు సతులన్ భల్లంబు చేనేసితో
సగవైరీసుతు చేత సూర్యసుతునిన్ న్యాయంబె చంపింపగన్
తగునె సర్వసముండవౌదుగద సీతా॥ 37

మ॥ దయ నన్నేలుకరాద పతితపావనా దాసుండ
శయముల్ నీయు పాదపద్మములు నే సేవించ నోపాద నా
కియ నే పుణ్యత మానవాంఘ్రి యుగళిన్ యొత్తే శ్రీనాధ గా
ధయమౌ సంస్కృతికాన నేరనిక సీతా॥ 38

శా॥ శ్రీరామా యిటు రార నిన్ను మదిలో సేవించెదన్ లేర యా
మారాకానిశకరీనిసన్నిభము నన్ బ్రోవంచరా నీగయా
పారావారగభీరదంతివరదా పాలించరా మాకుతీ
తారానందన సూరిముఖ్యనుత సీతా॥ 39

మ॥ ఘనపాపాంబుధిఁ గ్రుంగి నామనవి నే సేసెద శ్రీరంగ నన్
గనుమా శౌర్య యుదాంగ దృష్టిదయతో గానంగ తత్సంగ కి
మ్మనవా చేరి శుభాంగి నిన్నె మదినమ్మంగా గోరి యుపొంగక
ద్దనకాముక్తి నిజాంగసంగతులకు సీతా॥ 40

శా॥ రామా మానస గోల హేమనిభ యారాధించరా కాలము
స్వామీ సామజపాలసత్ప్రశయునా చావిదాకరా చేల శ్రీ
రామా సద్గుణజాల వేగనిటు రారా స్వామి నన్నేల లే
దా మామీద కృపాలవాలతగ సీతా॥ 41

మ॥ విమలాసజ్జనపోష ముక్తిపదవీ విఖ్యాతమంజూషయో
కమలాయానన భూషచక్రధరనాగా సద్యశోభాషవే
గనా రాగోపను వేషబ్రహ్మపనిక భక్తాపానపియూషపం
తమ వేదాంతవిశేషనవ్యశ్రీని సీతా॥ 42

శా॥ శాంతాకార మమూనిద్ర నిటిలక శ్రీశాశ్వతాకీర్తిశ్రీ
కాంతామానసపతిన్ నీకునుహిమక్కగర్వాను హృద్వృత్తినే
నెంతోవింతగఁగోటిన్ గొప్పదొర నిన్నేగొల్తు లోకాత్తిన్ వే
దాంతావేద్యపరార్థముల్ నుతున సీతా॥ 43

శా॥ రానాపాండవపక్షికైరవహితా రాజీవమిత్రాన్వయ శ్రీ
మారాభక్తసుదక్షభిక్షుకుని రామాబ్రోవరా మోక్షముం
దీరా కౌస్తుభవక్ష బ్రహ్మవినుతా దేవాది సంరక్షయో
తారాధర్తనుతాంఘ్రివీక్షణుండ సీతా॥ 44

మ॥ నళినీపత్రనునేత్ర సర్పశయనా సవ్యాస్త్రధీగాత్రయో
మలపుత్రీధవమిత్రభక్తవరదా మందాకినీ స్తోత్రపం
కలతాచిత్రలపిత్రముక్తిసదనా కౌసల్యసత్పుత్ర భూ
తలనాథానుచరిత్ర బ్రోవ్రుమిక సీతా॥ 45

మ॥ పరమానంద యఖండభోగసదనా పాంచాలివేదండ వం
స్మరనా రాక్షసగండమండితధరా మార్తాండభేమండ శ్రీ
కరపాణీయుగకాండ చేవనభవత్ కారుణ్యపత్రాండయో
ధరణీనాథనుతాంఘ్రి దండమిదె సీతా॥ 46

మ॥ ధరపుత్రీ నిజకామభక్తవరదా దాసాంబుజీపోమయూ
ధరపుత్రాదివిరామ బ్రోవదయరాదా శావశాధామసో
ధరణీపాలలలామ గావగదవే తద్దాసునిన్ బేనునుం
దరశ్రీరామ యికేల నేలవిల సీతా॥ 47

శా॥ అయ్యాయియ్యెడజాగుసేయకిల సేనాగ్రుండనై వేడ రా
మయ్యా రావుగదయ్యా దీనజనుడన్ నాపైననాలించునే
వెయ్యారేలవిధంబులన్ బాగడినన్ వీక్షించవేమయ్యా నా
దయ్యంబంచు దలంతు నెప్పుడును సీతా॥ 48

మ॥ కరివేడంగను బ్రోచి ద్రౌపదికి కోకల్ యిచ్చి సుగ్రీవునిన్
వరకిష్కింధకు రాజుఁ జేసి శబరీవంతల్ దగన్ బాపి యా
మరవైరీ సుతు నేలినావు ధర నీచుట్టాలె వీరందరున్
దరిఁజేర్పన్ననునీవె భారమిఁక సీతా॥ 49

శా॥ ప్రాసీపాండవులందు కౌర్యమును యాపుట్టంధుపుత్రుండయో
నేనే రాజునటంచు పాలునిడగా నిష్టంబు లేకున్కికా
దా సీతంబని పాలుఁజేసినమసేన్ రాజ్యంబదేమాయనో
తానేమాయెనో నీదుమాయకును సీతా॥ 50

మ॥ ధరలో మానవజన్మమెత్తి గృహముల్ దారాసుతుల్ నమ్మి నే
పరమార్థంబొకయించుకైన నెరుగన్ బాహ్యాసలన్ జిక్కితిన్
నిరతంబున్ నినుదల్చకన్ జెడితినో నీరేజపత్రేక్షణా
తరువున్ బాసిన తీగచందమున సీతా॥ 51

మ॥ చెఱువుల్ నిండియు నెండినట్టులగు ఛీఛీ భోగభాగ్యంబులన్
నరులాసంగతిఁగానలేకఁ బుడమిన్ యాత్యాసలన్ జిక్కి శ్రీ
ధరలోభంబులు చేతఁబట్టి కడిమిన్ ధర్మార్థమేలేక తా
తరలీపోయిననేమి వెంటజను సీతా॥ 52

శా॥ కంటే కాయము నస్థిరంబుగద యోకంజాక్ష నీముచ్చటల్
వింటే వీనులకింపుగల్గు ధరనో విశ్వంభరా వేడ్కచే
యింటన్ భోగములింకఁ జాలు సరగన్ యీరాదె సాయుజ్యమున్
తంటాల్ బెట్టెడివారిఁ జేరనిల సీతా॥ 53

మ॥ వినవా నా మనవింకనైన వరదా వేమారునిన్ గొల్వఁగా
గనవా సామజరాజు వేడ నతనిన్ గాపాడవా కుబ్జర
మ్మనగాఁ దానినిఁ గూడ వాన్పగుని సన్మానించి రక్షించవా
తనయుండన్ ననుబ్రోవవేడెదను సీతా॥ 54

శా॥ గొబ్బున్ గొల్చెదనాది దేవుడనుచున్ గోపాలయింకైన నా
యిబ్బందుల్ కడఁదీర్చి బ్రోవుమిక నోయీశాన మోహాంధకా
యెబ్బంగిన్ నినుఁదల్తు నీదుపదముల్ యెన్నాళ్ళకున్ గొల్తురా
తబ్బిబ్బయ్యె మనంబు వేడెదను సీతా॥ 55

మ॥ పనిబూనీనినుగొల్వనేరక మహాపాపంబులన్ జేసితా
ధనధాన్యాదులు సంగ్రహించిధరణిన్ దాతృత్వమున్ లేక యే
చవినన్ యచ్చట పుణ్యపాపయుగ మాచందంబులన్ జూచితా
తనిన్ శిక్షచేయడె దండపాణియట సీతా॥ 56

శా॥ గొల్లల్ తల్లడమందగా సరగనాగొండెత్తి రక్షించితో
ఫుల్లాబ్జాక్షికుచేలునింగనియు శ్రీ పూర్ణంబుగానిచ్చితో
ముల్లోకంబులనేలినావు వినుమీ నీమూలంబునేఁగానరా
తల్లీదండ్రులుమీరెగారె యిల సీతా॥ 57

మ॥ ముదమొప్పంగ యశోదనందుఁడును నిన్ ముద్దాడగాఁగ్లెగా
వదనంబున్ హృదయంబుయేకముగ నీవద్దుండెగా గోపిక
ల్వేమరుండాదరమొప్ప నిన్నుఁగని గోవిందాయనిన్ బాడ వి
త్యదయాంభోనిధి నన్నుఁబ్రోవుమిక సీతా॥ 58

శా॥ పాపంబుల్వేనఁజేసినాను ఖలుడన్ పాషండసంభాషిణే
కోపుండన్ వరనీచచంచలుడ నే గోరంతపుణ్యంబయో
యేఁబ్రొద్దున్ కడుఁజేయలేదు యముడా యెల్లన్ దండించు నీ
దాపున్ జేరితి నేమిజేసెదవొ సీతా॥ 59

మ॥ చలమేలా నన్నుబ్రోవుమయ్య యిలలో సంసారమున్ జిక్కితిన్
కలకాలంబిటులుండలేను యికనే గష్టించగాలేనుగా
అలనాడాకరినేలినావు వరదా హాగతికాయింక నే
తలపోయన్ బనిలేదు వేడెదను సీతా॥ 60

శా॥ దుగ్ధాబ్ధిశయనా సరోజనయనా దుష్కృత్యలన్ ఖండనా
దిగ్గాఖండన కుండలీశయన యోగీనావనాపావనా
ముగ్ధుండనన నేను భక్తనికటా ముక్తాఫలాసీశ నే
దగ్ధంబయ్యెనవెన్క బ్రోచెదవె సీతా॥ 61

మ॥ స్థిరమా దేహమారెప్పుడోజనును నిన్ సేవించెదన్ యిప్పుడే
వరయంగంబుకృశించి మూలఁబడి యావాతాది రోగంబులన్
కరమొప్పన్ గడుకష్టకాలమున నిన్ గన్గొందునో లేనొ యీ
ధరణిన్ దల్చెద రాఘవావరజ సీతా॥ 62

శా॥ రాధానాథయుగ్మకృపారసము యో రాజీవపత్రేక్షణా
లేదా నీదయ లేశమాత్రమయినన్ లేకున్న బ్రోవిత్తు నా
వాదాయాగడిచేయుబ్రోక నిక శ్రీవత్సాంచితాకావరా
తాదాపుల్ వెసఁజేసి గొల్చెదను సీతా॥ 63

మ॥ ఉపవాసంబులనుండలేను నిక నీ యుత్సాహముల్ గొల్చెదన్
జపముల్ సేయఁగలేను నిత్యమును నేఁజక్కఁగ నిన్ దల్చెదన్
తపముల్ సల్పఁగలేను దీనజనుఁడన్ త్వద్వారమున్ నిల్చెదన్
తపనీయుంబర నీదుచిత్తమిక సీతా॥ 64

శా॥ శిక్షించావనివింటిగా ఖలుల నీచిత్రప్రబంధంబులన్
రక్షించావనువార్త వింటినిగదా రాజీవసంభూతులన్
యిక్ష్వాకువంశజ నిన్ను వేఁడుకొనఁగా నింకేలరావయ్య యో
దాక్షిణ్యంబిసుమంత లేదుగద సీతా॥ 65

మ॥ వరజీమూతతను దేవా పీతవసనా వారాసిగాంభీర్య యో
కరుణావారధి నిన్నుఁ జూచి మునులో కంజాక్ష మోహించగాఁ
బరగన్ వారి బదారువేలచెలులన్ బద్మాక్షులన్ గోపికా
తరుణీబృందముఁ జేసి కూడితివె సీతా॥ 66

శా॥ గోత్రంబెత్తితివయ్య గోపనపుడా గోత్రారిభీతిల్లఁగా
స్తోత్రంబుల్కడుచేయు భక్తులకు మోక్షోద్దీప్తుల్ జేసితే
చిత్రంబెన్నఁగ నాది భోగితరమే చిద్రూపలీలాస్వతా
ధాత్రీనాథ పయోజనాభ హరి సీతా॥ 67

మ॥ పలురూపంబులఁ దాల్చినావు పుడమిన్ దైతేయులన్ద్రుంప నా
వశమా నీ గుణజాలమయ్య హరి నేవర్ణింప నీరూపమున్
అశరీరారికినైన శక్యముగునే యన్యుల్నినున్ గాంతురే
దశవక్త్రాంతక నిట్లాబ్రోచెదవా సీతా॥ 68

శా॥ స్రష్టన్గన్నర మాధవా పనులు నేరంబెన్నకన్ బ్రోవుమా
యష్టైశ్వర్యములెల్లఁ గోరనిక నీయంఘ్రిద్వయం గొల్చెదన్
సృష్టింపం బెనుపంగఁ ద్రుంపసిలలో శ్రీనాథ నీవే హరీ
దాష్టీకంబును జేయఁ బ్రోవుమిక సీతా॥ 69

మ॥ చిరుతప్రాయమునాడు మౌనిమఖముం జెన్నొందగాఁ గాచియా
ఖరునిన్ దూషణునింకబంధవిరధుల్ ఖండంబుచేఁ ద్రుంచితో
వరదా వేడ్కవిభీషణాదిహితులన్ వాంచింపకన్ బ్రోచితో
తరణీవంశసుధాబ్ధి చంద్రుఁడవు సీతా॥ 7

మ॥ కరినేలిందొక ప్రజ్ఞ! ద్రౌపదికిఁ గోకల్ యిచ్చితేఁ గొప్ప గా
దుర సుగ్రీవుని నేలుటే ఘనత సాధూమానసాజ్ఞావారి
వరదా రాతిని నాతిఁ జేసితివిగా వా పేర్మితో నన్ను నీ
ధరలోఁ బ్రోచిన గీర్తిఁ గాంచెదవు సీతా॥ 71

మ॥ వినియుంటిన్ గద మున్ను నేకులను నీవే బ్రోచినావంచు నే
గనియుంటిన్ గద నీకుపుణ్యకథలన్ గౌతూహలంబొప్పగా
పనిమీరంగను రామనామరసముల్ పానంబుఁ జేయంగఁ బా
తనినిందీసునె శంఖచక్రధర సీతా॥ 72

మ॥ గయకాశీయునయోధ్యకాంచి మధురాగంగానదుల్ జూడినన్
లయమౌనే తనకర్మ మెల్లనిధి నేలాగున్నదోఁ గానరా
భయమౌచున్నది ప్రస్ఫుటిన్ గనిన నా భావంబులో వీడదన్
దయరాదెన్నటికైన నాపయిని సీతా॥ 73

శా॥ ఆసించుంటిఁ గదయ్య బ్రోవుమిక యోసబ్జాక్ష రామాధవా
యోసర్వేశ సుధాముఁ జేడినటులా యోగ్యంబు నాకీయవే
భాసామానవిలాస శేషశయనా భావంబు రంజిల్లఁగా
దాసున్ గోర్కెలుదీర్చుమయ్యా నిల సీతా॥ 74

శా॥ అప్పల్పాలయిపోతినో వెనుకనేనద్రిన్ బడిన్ భూమిపై
గప్పన్ దుంటివొ మౌనిసీమొకమువై గాల్చింపినో వామనా
చెప్పంభాగవరామరాముయిలలోఁ జెన్నొందఁగాఁ బ్రొక్క శ్రీ
తప్పన్ గల్కిఁ గనంగఁ జాలవిక సీతా॥ 75

శా॥ అంభోజాసన వందితామరధరా యాదిత్యవంశాగ్రణీ
స్తంభంబందునఁ బుట్టి డింభకుని నీచంచత్కృపన్ గావవే
శంభోమిత్రయటంచు వేడచలమా స్వామీదయాంభోనిధే
దంభోళిధర పూజనీయవర సీతా॥ 76

మ॥ ప్రళయంబందున ధాతబంఘుకొనగా ప్రామిన్కులుక్ చోరుడై
వళినాఝాగాని దైత్యుడంబునిధిలో నల్లప్పుడున్డాగగా
భళిరేసోమకదైత్యుద్ర్యంచి చదువుల్ భద్రంబుగాదెచ్చితో
తళుకుంనుప్పెడు మత్స్యమూర్తివిక సీతా॥ 91

మ॥ కరముప్పక్ విషరాశి దీర్చుటకు నాకౌ వాతముల్ దైత్యులున్
మురువొప్పం గిరిదెచ్చి రెండుతెగలై మోదంబుగాద్రిప్ప భూ
ధరమున్ గుంగగ నాదితేయులకటా నామోదరా వేడగా
తరి గొండెత్తిన కూర్మరూపుడవు సీతా॥ 92

మ॥ సరసీజంబులుమించుకన్నుగవతో సాంద్రాంగరోమాళితో
గిరులన్నుగ్గగజేయు కోరయుగతో గిలించువాలంబుతో
చరణంబుల్ యుగసంఖ్యచేవెలసి హాచండాడి హేమాక్షునిన్
ధరణిన్ దాల్చిన క్రోడమూర్తివిక సీతా॥ 93

శా॥ మాయాకారముతెన్ని యెత్తినను నేనుద్దింతుతా శ్రీధరు
స్వేచ్ఛాచోటులనుంకునంచు సుతుని న్వోధింప స్థంభంబునన్
నీమూకారముజూపి హేమకశిపున్విద్ధామనన్ద్రుంచి యా
దామనాదున్ యిలబ్రోవ నేన్నృహరి సీతా॥ 94

శా॥ గీర్వాణుల్ సటబారదోలి బలితాఁ గీర్తించఁగానాకమున్
నిర్వాణ్ప్రతినేల వామనుఁడవై నీమూడుపాదంబులన్
సర్వేశా యిలదానమడ్గి యతనిన్ సర్పాశమున్గట్టి యా
దార్వాజోద్దను కావలుంటివిక సీతా॥ 95

మ॥ కరముప్పన్ తనతండ్రి నేచగని యాకార్తికవీర్యార్జునున్
వగసన్వింశతి యొక్కసారిన్నృపులన్ వాగీశులున్మెచ్చ నీ
కరమున్ గొడ్డలిబూనిచంపితివి నాకంబంటఁగావక్రిముల్
తరమే భాగవరామనిన్నుగన సీతా॥ 96

మ॥ ఇనవంశంబునబుట్టి తాటకిని నీవిల్లంబుచేమొట్టి యా
ఘనపాషాణముమెట్టి జానకిని యోకంజాక్షచేపట్టి హా
వనవాసంబటుమెట్టి రావణుని తావత్పాపులన్గొట్టి యా
ధనమున్పుష్పకమెట్టినెక్కితివి సీతా॥ 97

శా॥ నీలాకారముఁబొల్చి మధ్యమమున నీవెల్లప్పుడుఁ బిల్చి యా
నేలన్ మున్నెడిదానిఁదాల్చి వ్రజశ్రీనే స్తంబు చేనిల్చి కం
సాగ్రాపంబులుమల్చి మెల్లరిపులన్ సాధించియున్ గెల్చి యో
త్తాలాంకాయనిబిల్చినన్ వినవు సీతా॥

మ॥ నవనీతంబటుమెక్కి బాడిఘణిశిన్ నాశంబుగాఁ ద్రొక్కి శ్రీ
ధవ గొల్లల్ కటుదక్కి పార్థుఁ రథమున్ ధైర్యంబుగా నెక్కిఁ
రవిపుత్రాదుల స్రుక్కి చావ తుదకా దారాజులన్ ద్రొక్కి
ద్ధవతారాయికి చిక్కుఁ బాపగదె సీతా॥

మ॥ కలికాలంబున దుష్టులన్ దునిమి యోకంసారిశిష్టావళిన్
వలనొప్పన్ గడుఁ బ్రోవ ఘోరకముఁ దేవా మెక్కి శ్రీకల్కివై
వెలయన్ కల్కి మనసంఘముల్ దునిమి నీవేపుణ్యులన్ గాచితౌ
తలమే నీదశరూపులెన్నఁగను సీతా॥

శా॥ నాకష్టంబులు విన్నవించితిని నీనామావళుల్ బాడితిన్
యోకంజేక్షణనన్ను బ్రోతువనుచున్ యోగీశచిత్తాస్వదా
లోకంబుల్ నెసఁబుట్టిచచ్చుటయు శ్రీలోలా యికన్ చాలు య
దాకన్ నే భవబంధముల్బడుదు సీతా॥

శా॥ చక్రీ యోకరి నిన్ను వేఁడుకొనగా చక్కంగ రక్షించి యా
నక్రంబు న్వెస ద్రుంచినావు ధరణిన్ నందాత్మజా బ్రోవరా
అక్రూరాదులనెల్ల జూపితివి నీయానందరూపంబు లే
దా క్రీడీహిత నీకృపన్ యికను సీతా॥

శా॥ ప్రజ్ఞన్ గొట్టగలేదు యెవ్వఁడును నీప్రాపే గొని యుంటిగా
యజ్ఞానంబను చీకటిన్ బడితి నోయజ్ఞాక్ష కాపాడరా
దిజ్ఞానన్ కడు జెంది నిన్నుమదిలో దిట్టంబుగాఁ గొల్తు లే
దజ్ఞుల్ కొందరు నిన్నుగొల్వరిల సీతా॥

శా॥ పూజ తులసినవమల్లెమొల్లలను నీ పుష్పాబ్జపత్రంబులన్
రాజిల్లంగ సుధాముఁబోల్కి నిల నో రాజీవపత్రేక్షణా
రాజారాజవిరాజతేజవినుతా రామా సుతుల్ బంధువుల్
తా జెల్లంగను వెంటరావఁగద సీతా॥

శా॥ కదళీచూతకపిత్థ ద్రాక్షపనసల్ ఖర్జూరదానిమ్మ తా
బదరీయాదిగ గల్గునవ్యఫలముల్ భక్ష్యంబులర్పింతునే
ముద ముప్పార రఘురామ మున్నుశబరీ మోదంబుచేనిచ్చు భ
క్తదవీయంబులటంచు నెంచునిల సీతా॥ 105

శా॥ క్షీరాన్నంబుసుకట్టుపొంగలియు లక్ష్మీనాథదధ్యోజనం
బూరెల్ గారెలు దోసెలప్పములు సంపూర్ణంబుగా వంటశాల్
శ్రీరామా విదురిందుకై వడిని నేఁజేయంగ భోంచేసి నా
దారిదోనికఁజూపుపోయెదను సీతా॥ 106

శా॥ శ్రీరామా జయమంగళంబుజగతిన్ సీతేశ్వరా మంగళమ్
పారావారగభీరమంగళము సంపాతీనుతా మంగళమ్
శౌరీయబ్జసునేత్రమంగళము నిన్ సేవించెదన్ మంగళమ్
తారాభర్తహితాయమంగళము సీతా॥ 107

శా॥ హేలాపట్టణవాసుఁడున్ జగతిలో నెంతేనివిఖ్యాతిచేఁ
ఆలావంశకులాబ్ధిసోముఁడగు రామాభిఖ్యుసత్పుత్రుఁడ
న్మాలొండంగను పుణ్యవంతుఁడగు మాణిక్యంబు కేఁ బుత్రుఁడన్
శాలాంకానగరయ్య నామకుఁడ సీతారామచంద్రప్రభో॥ 108

—గద్య—

ఇది శ్రీసీతారామ పాదకమల సేవావిలసిత దాసానుదాసుండును
హేలాపట్టణ నివాసుండును ఆలామాణిక్యామాత్యుని
జ్యేష్ఠపుత్రుఁడగు నగరయాఖ్యవిరచితంబైన
శ్రీసీతారామశతకము సంపూర్ణము.

మంగళమ్.

క. వినఁదగు నెవ్వరు చెప్పిన । వినినంతనె వేగపడక వివరింపవలెఁ
గని కల్లనిజము దెలిసిన। మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ.'

ఆంధ్రసోదరులారా!

ఏనల్పజ్ఞుఁడనైనను నావ్రాసినయది మనకందఱకును గురుస్వరూపులగు పూర్వాంధ్రవిద్వత్కవిరాజులంగూర్చిన ప్రశంసయగుటమీకును సమాదరణీయంబగునని నమ్ముచున్నాఁడను. నేనివ్రాసినదియైనను పాండిత్యప్రకర్షమునకుఁగాదు. కాని, మన 'పీఠపురయువరాజగురులు రామకృష్ణరచయితు' లంపు పత్రిక తొమ్మిదవ సంవత్సరాదిసంచిక 95, 96 పుటలలో 'ఆంధ్రకవులయపరాధము' లను శీర్షిక క్రిందఁ బ్రకటించిన పద్యములఁ జూచిన మీఁదటఁ గల్గిన యొకవిధమైన యుద్రేకము పురికొల్పి నాచేనియ్యది వ్రాయించినది. కాన, మాదృశైతాదృశోద్రేకజనకాపరాధపద్యనిచయరచయితులకు ముందుగ వందనశతంబులర్పించి పిమ్మట వారిరచనను గూర్చి యించుక విమర్శింతును.

ప్రప్రథమమున వారిమకుటమందలి 'యపరాధమే' నిరసనోత్పాదకంబుగఁ గన్పట్టు. పిదప వారిపద్యములఁ జూచుకొలఁదిని కొన్నిట భారతాంధ్రీకరణాది విషయికమ్ములగు పుక్కిటిపురాణపుఁగథలుగను కొన్ని యెగతాళిమాటలుగనుండి నర్మగర్భంబులగు చమత్కారహాస్యోక్తులతో 'వ్యాజనింద' సేయుమర్యాదననుసరించిరనికొన వీలులేకుండ 'పీఱిఁడినన్నయ్యగారిబడాయి' యు 'సంస్కృతభాషలోఁదగిన శక్తిలేనిత్రిక్కన్నగారితలతిక్క' యు 'నవాకులినిచవాకులిన్ని వలికెడుపోతన్నగారిపాడికవిత్వము' ను మున్నుగాఁగలవి 'తగనిగర్వంబున' నైన కేవలావ్యాజనిందాపరత్వోద్బోధకంబులుగఁ బాఠకులమనంబుల నాటకమానవు. ఇంకనటనటఁగల తారతమ్యవివేచనమును గ్వాచిత్కప్రాశస్త్యవివక్షయు నీయభిప్రాయము నేబలపఱచును. కాని, 'పూర్వ......జగమ్ము

నందు' అని చివరనున్న పద్యమొక్కటిమాత్రమీర్ష్యారహితత్వ సూచ కంబుగఁ జూపట్టెడిని. ఐనసమకాలీనులయెడనుండిన నుండఁదగినద్వేష భావము, ప్రాచీనులయెడ నేరికినాపాదింపఁదగనిదగుట సాధారణముగ భాషాభిమానులకుఁ బ్రథమపఠనంబునఁగల్గు కోపోద్రేకముషిదప నుపసంహరించికొనఁదగినదనియననగు. మఱియు నిట్టులాయెనేమి స్వదుద్దేశమే యనఁదగిన వ్యాజస్తుతికై ప్రయత్నించి యొక్కమాఱుగ మనమందఱమును మనగురుస్వరూపుల స్మరింపఁదగిన యవకాశమును గల్పించిరని యెంచి వారెంతయు వందనీయులెయందము.

ఇఁక నాయీ వ్రాసినవానిలోఁ గొన్ని రామకృష్ణులనుద్దేశించినట్లగపడువానిని కేవలము వారికేకాక వారిద్వారముననట్లనువారికందఱకువర్తించునట్లెంచి మన్నింపుఁడు. మఱియు నందుచేతనే యిందటనటవారి వార్తలు మాత్రమేకాక యింకితర లోకాపవాదంబులుఁ గూడఁ జర్చింపఁబడినవి. ఇందు పెక్కులుదోషములుండవచ్చును. కాని, విద్వాంసుఁడనని చెప్పికొనక విద్యార్థిగనేపరిగణింపఁబడనెంచువాఁడనగుటనన్ను సహృదయులు మన్నించినాలోపముల సవరింపఁ జేయఁ బ్రార్థితులు.

బందరు,
11—8—1918.

ఇట్లు విధేయుఁడు,
నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

ఆంధ్రకవిప్రశంస.

“ శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మ । తస్మై శ్రీగురవే నమః ॥ ”.

శా॥ నాదిశ్రీవ్యాసు పూరుషోత్తము కవీంద్ర గ్రామణిన్ ధీమణిన్,
భూదేవోత్తము పూజితాంఘ్రియుగళి న్భాషింతు మున్ముందువి
ద్యాదానం బొనరించు మజ్జనకుని న్దైవజ్ఞ చూడామణి
న్బ్రీయుద్భూత మదీయ దైవత మునిన్భక్తిన్ గృతార్థాత్మునిన్. 1

మ॥ కవితామానిని ! కామరూపిణి ! యనర్ఘప్రస్ఫురద్రత్నవై
భవపర్యాప్త కలాకలాపిని ! నిజప్రాగల్భ్య వాగ్వైఖరీ
స్తవనీయోత్తమ సద్యశస్స్ఫురణ సత్సంతాన సంధాయినీ
రవిచంద్రోడు సమానకీర్తి ! బుధసైరంధ్రీ పురంధ్రీమణీ. 2

మ॥ జగదేకైక శరణ్యా తావకకృపా సంపాదితా నేక సా
రగరిష్ఠోజ్జ్వల సత్ప్రబంధ రచనా రంభాత్త సత్కీర్తు ల
స్తగునా ? నీకిటు కాలకర్మపు నవర్థత్వంబు సిద్ధింప సా
ధుగుణుల్వారల నిందసేత పతులన్మూఢఘ్న సద్ధర్ములన్. 3

(ఏనుర్వనము.)

Nannaya.

మ॥ తొలుతన్సంస్కృత పద్యపు న్రచన చేతో మోద మొప్పార నెం
దులకున్జేసెను నన్నగార్యుడని అందుర్సేసిన నారికి క్ర
ష్ణులకు న్నానని గౌరవమ్మును యశస్సు న్లక్ష్యమా నోకృ !ని
గల పోగాటు గటుండ నాతడు గురున్ప్రార్థింపతే దండ్రిసీ!. 4

క॥ నన్నయ యాన సత్కృతులకు ! నన్నయ నన్నిన్నయనగ న్యాయమకద వే।
మున్న గాళం బాతనికే । దన్నయ విదులిలను గూర్చుట ల్యెంటీ వెంకో! 5

ఉ॥ వాగనుశాసనుం డతండె భారతముం దెనిగించు టాదిమం
బౌ కవితాప్రచారమున కాంధ్రమునందని కొందఱార్యు గా

కాకతిపెన్నఁగాఁ దగదు వ్యాకృతిమాత్రము తొల్లి నన్నని
ద్యాగురు సుస్తుతుల్ప్రకృతుల నప్పటికుండమి మానియుండెనా. 6

క॥ కొందఱు వైదికులందురు । కొందఱు కాఁడందు రతనికులమెఱియఁగా ।
కందఱుఁ గొనియాడందగు । వాఁడారుఁ డతండు కాఁడె వాదములేలా!. 7

చ॥ విరివిగ శాస్త్రముల్ చదివి వేద తదంతరహస్య వేత్తృతా
గరిమముఁ గాంచి మించిన నిగర్వ శిరోమణులైన పండితు
ల్పగిదిఁ గవిత్వముల్లఁ గల చాతురిఁ గాంచిన సంస్కృతమ్మునం
దుగుతర వాగ్విశాల తనహోయనఁ జెప్పిరి గొప్పకబ్బముల్. 8

తే॥ కాని తెలుఁగొక భాషగా గౌరవింప । నైనఁ జూడక కవనమందల్లుటయునా
న్యాయముగ నెంచి విడచుట మఱియుండు । విరివి కబ్బమ్ములుండమి నగ్గగనైన 9

తే॥ సత్కవీంద్రుఁడు నన్నయ వ్యాసు స్మరించి। దేశ్యతత్సమముల కన్య దేశ్యములను
దత్సమమ్ములఁ జతఁగూర్చి తగ్గినగము। లక్షణమ్ముగఁ జెప్పె సలక్షణముగ॥ 10

తే॥ కానిసంస్కృతవాణి ప్రాచీనముగుట । నట్టి కాలపాటు మేలని యతఁడు చెప్పె।
శ్లోకరాజమ్ముదైనస స్తోత్రమునకు। దాబుకాదద్ది విను డిబడాయి కాదు॥ 11

క॥ తెలుఁగున కున్న క్షణమును। దెలుఁగున నే చెప్పవలయుఁ దెలివిడదానే।
పలికిన సంస్కృతమున నని। పలికిన నెట్టుండునిట్టి పలుకు లునటులో॥ 12

క॥ నోటికి వచ్చినదెల్లను। జాటువుగాఁ బద్యముల్లఁ జాలినమాత్ర
న్నాటికి నెక్కుడినోకో। యాటోపం బిద్దితగునె? 'యపరాధ' మిదే॥ 13

ఉ॥ వేములవాడభీమసుకవి ప్రవరోత్తమునట్టి యథర్వణు
న్నీమహిమండునన్నయ సుధీమణి నెన్నసు మొనర్చనం మునిం
కేమి యొగాళ్ళమున్నలందురు మహీస్థలి కేనికి సాక్ష్యమున్నదే?
రామ! బుధాళి పుక్కిటి పురాణములిట్టివి గౌరవింతురె? 14

Tikkana.

క॥ తిక్కన ఘనకవనమ్మున। దిక్కన దగు నన్నయాంబుదేంద్ర నవాఁ
దిక్కనవలెనెట్లున్నను। దిక్కనవలెఁ గృతులు చెప్పధీయులుఁ గలరే?॥ 15

తే॥ నన్నయార్యుని గతిఁ గవనమ్ము సెప్పఁ। జాలినారలు పెక్కురు జగతి యందుఁ।
గాని తిక్కనపట్టుగాఁ గవిత్వ। మల్ల నేర్చినవారెన్న నరయ సున్న॥ 16

తే॥ కాకయొకఁడే నిరాత్మింపఁగడేగు నేని: 'పులిని బోలఁగ నక్కవాఁతలను బెట్టి।
కొన్న' యాట్లౌను గాసన్నఁ గుడుమునతని। పేరునందలి తిక్కకవిత్వమందు॥ 17

ఉ॥ చక్కఁగ భారతాగమవచః పరిపాక మొసంగి ధాటిగా
నెక్కవి నన్నపార్యకవి కెన్నఁగ సన్నియు వెట్టు నంతన

ద్దిక్కులఁ జూచిచూచి జగతీస్థలినప్పుడతండతుం మనా
తిక్కనసోమయాజిఁ గొని తెచ్చిరి మెచ్చిరి తత్కవిత్వముల్॥ 18

చ॥ తెలుఁగు కవిత్వమున్ బహుళ దీర్ఘసమాసపదాళిఁ గూర్చి వి
చ్చలుఁ రచియించుచున్న సరసమ్ములవన్న తెలుఁగుపలుకుల
న్గలిపి రచించువారె ఘనకవుల్ వినవ్యర్థపదంబు లేమియు
న్లలితవాక్యమున్ మును జానుతెనుంగుకవుల్ జేర్చునేర్పుగా
రుల్లకనిమ్మనట్లునన రుంగద చెప్పినదెద్ది చెప్పకే
పలుకులు శుద్ధపద్ధతుల బంధురభావసమన్వితంబుగ
న్బలుకులఁ దేనెలొల్కఁగతి భారతమందుఁ బదేనుపర్వము
ల్గలుగు విహీనుఁడాతనికి కల్గెం జింపఁగఁ దిక్కయజ్వకున్॥ 19

శా॥ శ్లోకంబుల్ రచియింపనేర్పనతఁడే? సోదాదిసాధునిక్
శ్లోకానీకము వ్రాయుచున్న సదస్య త్రిక్కనామాత్యసు
శ్లోకున్ శ్లోకము భైకవేద్య కవితాలోకున్ సుత శ్రీకుస
ద్ధీకుల్ సంస్కృతపాండితీ రహితుఁడన్ధికారము నైన్నఁ గురే?. 20

చ॥ సుతమతియైనభూవిభుఁడు నాటికి గోటికినొక్కరుండుపం
డితుఁడయిభోజకృష్ణ ధరణీధవులట్టుల సత్కవీంద్రసం
తతిదరిఁ జేర్చియగ్గలపు దక్షిణ సల్పని సమ్మతించుఁగా
కితరులెమాటు మెచ్చులిక నిట్టిరిపాత్రజ్ఞులగౌరవింపుటల్?. 21

తే॥ ఉభయకవిమిత్రుఁడాతఁడం చుభయకవులు । నొప్పఁగాపలెనొప్పిరి యొప్పఁగలరు
చెప్పకొనకుండ్రె? తగనిపిచెప్పకొననె। వెలువులేటికి? వారి ముంబిరుదు లేల?. 22

తే॥ లలితవైదుష్యశేముషీకలితుఁడతుల। ఘనుఁడు భారతసుకవితిక్కనమనీషి।
పాండితినిగూర్చితిర్యంమువాండ్రయొక్క తప్పదంబదియెంతని చెప్పవచ్చు? 23

తే॥ పామరుఁడు కాఁడు తిక్కనసోమయాజి। పరమలోకకుఁడాహరిహరవిభునకు।
మొదలుతుదలొప్పకృతినిచ్చెముద్దుగాను। వెలుపు కాదదకృతిపతి బెనుకుగాని॥ 24

ఉ॥ కుమ్మరులైననేమి? ఘనకోవిదులందును లేర? మొల్ల తాఁ
గుమ్మరి కాదె? కాదె సతి? కొమ్ములు మొల్చిన వారిసందఱన్
జిమ్మయుఁ జిమ్మరేఁగెఁగద పిగ్గిను లట్టుల నెగ్గులేకయా
కొమ్మన పుత్రిలేఖనమునఁ గూర్చును నెయ్యగ్గు నాకుదూఱఁగన్? 25

ఉ॥ వాచనసోమనాథకవి నాథబుధోత్తమ మంత్రిభాస్కరు
ల్భీవతురుల్ల గద్యకిత తేజులె యాదురుగాక వారలీ

ప్రౌఢికిబ్బుగొండ నపరాధమొకింతగని పుణ్యమబ్బఁగా
నోఁచిననోము లేదియొకొ! నోఁచెనె నన్నయ తిక్కనాదులున్? 26

Yerrana.

క॥ రామాయణకథనానందను। ప్రేమమున్నవరాముఁ గొలువ విరచించు కవుల్।
రామాయణములు వ్రాసిన। ధీమంతుల నొక్కఁ డొకని దీటగునొక్కొ! 27

క॥ ఎఱ్ఱనబంగారంబును। గుఱ్ఱలకా మానృకులకు గోనగనగునే?
యొఱ్ఱన హరివంశంబది। యొఱ్ఱనదా భాగవతంబు నెన్నిక గనవే? 28

ఉ॥ ఆకఁను శంభుదాసుఁను సహోబల పుత్త్రికృపాత్త్ర సత్కవి
త్వాతిశయంపుఁ బేర్మికిని జ్యోతిమ షాండితి తోడ్పడంగసం
ఖ్యాతవశః ప్రమాణుఁడయి యాలు నెల్ల నువుండఁ జూచి స్త
వ్యానిపథైక గామియయి భారత పూర్తి యొనర్చెనఁ ద్రిలన్. 29

Pothana.

తే॥ ఒకలఁ జిట్టినమాత్రాన నొకఁడు గానిఁ। బోతరాజును నిరసింప భూతలమున।
వెట్టివారలుఁ జీవాట్లు పెట్టుదురిలఁ। బుణ్యచరితుండు మహితుండు బుధుఁడతండు 30

తే॥ పిసప కాలమ్ము నన్నుట్టుపిండలట్టి। మనకవిత్వమె 'పాడి'యటాను మనదె పిప్పి।
కానిపోతనదైన భాగవతమది। తనరు నారయ నాచంద్రతారకముగ. 31

ఉ॥ భూతలమందు నాంధ్రకవి పుంగవులన్గణనీయులైన వి
ఖ్యాతులనేక .. డొక్కనికిఁ గల్గునపోలిక యుండదన్ననో
యేతనికయ్య యీతనిదె యెన్నఁగ వన్నియు మిన్నయౌనిఁక
న్పోతనవీతి యాతఁడనఁ బుట్టఁగలేదిఁకఁ బుట్టఁబోఁడునూ. 32

తే॥ గురుదులాన్వాస మొనరించి కోవిదులకు। నుత్తమంబగుఁగాక జగత్తునందు।
సహజపాండిత్యనర్ణ్యవిచక్షణుంకు। పూజ్యతాధికతాస్థ్యుండు త్యాజ్యుఁడగునె? 33

క॥ వ్యాకరణము దిద్దఁగఁ। బ్రాకటముగఁ బోతనార్య పద్యములొప్పఁ।
గాకున్నను సత్కవులిలఁ। గైకొనరే తత్పరిమోగ కావ్యములెల్లన్? 34

ఉ॥ వాఁగుడు హెచ్చినట్టిటు 'లవాకులు కొన్ని దవాకులిన్ని' యు
న్నాగడిఁ గాక యెన్నఁగలసత్తరకావ్యచయాగ్రగణ్యమౌ
భాగవతోత్తమంబది 'యవాకుల' నావినియూఁ గొనంగనే
లాగున సమ్మతింత్రు? కవులా? కపులా? యటులన్న వారిలన్. 35

ఆ॥ నృపులున్నపులున్నపులున్నపులుఁగు కేటికిఁ? । కవితలుపాటలుపాయెవని కేలుక?
తొల్ల పంచె మొక్కొ! కోవిదవాదంబు। వారిఁ జెలఁగయుఁ గుక్కతూఁతలొక్కొ! 36

ఆంధ్రకవిప్రశంస.

17 JAN 1919

ఉ॥ రాగము లెల్ల వీడి యనురాగమున న్రఘురామపాదమం
దాగ రమాభిరాముఁడయి భాగవతమ్ము పదాంకితమ్ముగా
వాగురుఁడైన పోతకవి వ్రాసెఁ దానిచ్చెను గృత్తి భూపుఁడ
య్యోగిసమాన తేజుని దివాకరుని యెంచవ భాగధేయముల్. 37

తే॥ శస్త్రగుణవల్లి తల్లి భాషామతల్లి । లలితకవితాసురూపిణి వెలయుగృహిణి।
నాయకృతికోరి కన్నకుమారియుండు । గణనసేయుదు రాజ్యపుంగవులుగవులు. 38

తే॥ అట్టికోమలకృతికన్యనమ్మకొనుమఁ। బొట్టఁబోసికొనంజాడఁబోలునొక్కఁ!
'యెఱచిఁదినువారిలేనియు నెమ్ము మెడకుఁ । గట్టుకొందురె?' యేటికీరట్లుసేఁత? 39

తే॥ పడుపుకూళ్ళ భుజింపు మబ్రదుకుమండి, దూష్యకర్మమ్ములొల్లనితోఁజనని
పోతనాదికకవిరాజపుంగవులను । నిందసేఁతయు దెంతైననింద్యముకద. 40

ఉ॥ చాతురిలేక కాదు కవిసామజసింహములందు లోక వి
ఖ్యాతుఁడు కామిఁ గాదనయు వ్యాకృతిపాండితి లేమిఁ గాదు భూ
మీతల నాయకాదరము మేయుముగా నతిఁడందకున్కని
ష్ఠాతుఁడతండె యొప్ప శిరసావహియింపని భూపుఁడుండునే ? 41

ఉ॥ 'బాలరసాలసాల నవపల్లవకోమల కావ్యకన్యక
న్గూళలకిచ్చి యప్పడుపుకూడు భు' జింపఁగ నిచ్చ లేమిఁదా
'హాలికుఁ'డై చరించె 'గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికుఁ'డై చరించె 'నిజదార సుతోదర పోషణార్థమై' 42

తే॥ హృద్యపద్యమ్ములాతనిగద్యములును। దెచ్చువటురలతుల వెచ్చమునకు।
నట్టిపోతనకవియేడ! నతనిపాద । ధూళిఁబోలని మనమేడ! యూఁకుడేడ! 43

ఉ॥ దండుగవ్రాఁతకేమి చరిత్రల్గనఁ 'దుండు తుపాకికొట్టి' యా
దండకకర్త పోతనన దిగ్గది కాదనవచ్చు భోగినీ
దండకమే పఠింప రచితాద్భుత శైఖరిమాడ్కిఁ జూడనా
దండికవీంద్రచంద్రముఁడు దగ్రసమగ్రకుశాగ్రబుద్ధియు
ద్దండుఁడఖండుఁడొక్కఁ డతఁడే తక్కుమఱొక్కఁ డొక్కఁడుంకనా
తండురచించుశయ్యకలదా? వలదా! యిలఁదాఁదలంపఁగా
నందురె! యైనవేఱొక్కఁడె యందమనన్న పేరెకాకయు
ప్పొండితనీతికోవిదుఁడు బమ్మెరపోతనయాసుధాంశుమా
ర్తాండకులాచలాబ్ధి శశితారకమై విలసిల్లఁ'జెప్పెనం
చందురె? కానయోవనవయఃపరిపాకముచేతసెప్పెయా

తండరచించి యొక్క 'బహుదానవిహారపసింగమేదినీ
మండలభర్తకున్వ్యుత మానవనాథమదాపహర్తకుం'
గొండనియిచ్చియుండుఁ గృతికొంతెఫలంబును బొందియుండుఁ గా
కుండిన నేలపుట్టు? నిది యింతము కానితలంచిచూడన
ప్పాడితి సేపతాఁఖ్రికి 'సిఫారసు' లేటికివట్టిమాటల
ప్పాండురసద్యశస్కుఁడల భాగవతమ్ము రచించునాఁటికా
కొండుకగోస్సయై హితము తాఁదనవాణివరించెభానువం
శ్యుండగు రామభర్తను [illegible]విహర్తనుదైత్యహర్తము
క్షుండతఁ డిల్లు కాఁగలుగు తోఁవను మెట్టిన రాంకితమ్ముగా
దండఁ మేలచెప్పెడిని? దానిలఁబ్రాగ్భవపుణ్యగణ్యుఁడై ॥ 44

Srenatha.

ఉ॥ సాధితసంస్కృతీయ పదజాలవిశాలసమాసభాసమా
నాధిక వైభవాఢ్య మహితాంధ్రకవిత్వపటుత్వసద్బుధా
రాధితపాండితీకలన రాజదనూనయశస్సనాథు శ్రీ
నాథునిఁ బోలనేర్తు కవినాథులు తారుధరాతలమ్మునన్. 45

ఉ॥ కాఁడుగురునాథ్యుఁడా తఁడగుఁ గాక కొంతరవంత లేదుకొం
డాడఁడెవండు? భోగ పుంబడంతులఁగూడును గాకసత్కవి
న్గోడిగమా? యిటుల్లొక్కఁ గూడునె? పాడియె? పోఁడియే? బుధు
ల్లాఁడెమటండె? ధీనిధిగు రాధ్యుఁడు గాఁడన శైవసత్తముల్ 46

శా॥ కంసారాతియుజాయఁడే యతఁడు నన్నాఁడేగు రాధ్యుండును
న్నంసాపాత్రుఁడునంతమాత్రమున నేలా సిగ్గ్రతె? శ్రీనాథువి
ద్యాంసుల్మెత్తురె? యిట్టిపృచ్ఛలనవర్థాంశంబులందిట్టు 'ప్ర
ధ్వంసాభావము ప్రాగభావ' మనుచున్దర్కింపనశ్రాంతముల్ 47

చ॥ జనములకింపుగా సుకవి చాతురిమీఱఁగ థానురూపన
ర్తనములొనర్పఁజాలికవి సైజగుణమ్ములదానఁ దేల్పువాఁ
డునుమతినాటకంబుఁ గనుడున్గుణులందలి పాత్రముల్నిజం
బనితలపోయువాఁడును మహాత్ములు వారికివందనంబిదే. 48

తే॥ కవియతండనతని చాటువులె చాలు। నందుసార్వభౌముఁడనఁ గావ్యములు చాటు।
గమణనయ్యవియాంధ్రీకరణములైన। నేమి? యవిస్వతంత్రములైన నేమి? వినుఁడు।

తే॥ వివరమారయఁగ స్వతంత్రకవితకన్న । దెలుఁగుసేఁతయొకట్ట మెండులకనంగ।
మూలమందలిరసపుష్టిఁ బోషణంబొ। నర్పఁగావలెనిజమైన నేర్పుయున్న. 50
తే॥ చిత్రకారులు చిత్రవిచిత్రముగను। చిత్రములు వ్రాయనాస్త్రోత్రపాత్రముగను।
చాత్రపుష్టి చకళఁదెచ్చువాఁడె ఘనుఁడు। నట్టె యాంధ్రీకరణము సేయంగలాఁడు. 51

Krishnaraya & Peddana.

తే॥ త్రాడుకొలుచై ననూతులు పూడుపంద। కుమ్మకుచదయుగ్మ చేయుక౦చుకపునింద।
రాయకవిరాయరమణీయగేయసుకృతి। విష్ణుచిత్తీయకటుపాకవిమయనికృతి. 52
తే॥ పగులఁగొట్టఁగఁజాలని వారికద్ది। పాకములఁగ్రొత్తపాషాణపాకమెసఁడి।
సారవేత్తలునూరులు నారితేరి । నారలకునద్ది యానారికేరపుగతి. 53
ఉ॥ పెద్దననందితిమ్మనయుఁ బింగళిసూరనరామకృష్ణుఁడు
న్బెద్దలుభట్టుమల్లసుకవీశులు ధూర్జటిరామభద్రుఁడు
న్దద్ధరణీధవాగ్రణి బుధాగ్రణియష్టగజంబులందుల
న్బెద్దనుజేయఁ బెద్దనను బెద్దనిరొప్పిరి పెద్దలందఱుక్. 54
మ॥ హృదయాహ్లాదము సంగిరాయలకుఁ గర్తృత్వంబు నాముక్తమా
ల్యదఁ గల్పించిగడించెఁ దాబిరుద మంచంద్రద్రిగాహ్యాంబకో!
విదితప్రజ్ఞులనష్టదిగ్గజము లన్విద్యావయోవృద్ధుఁడై
మృదుతాబంధురసత్కవిత్వమున కేమెప్పందఁగాలేఁడొకో!. 55
చ॥ ఎవఁడొకొ రాజమాత్రగుణ హీనుఁడశక్తుఁడు పేర్పడంగఁదాఁ
గవియనికోర్కయున్న యెడఁ గాకవినోక్కనిఁజేర్చి వానిచే
నవియువిరాయఁజేసియు స్వయమ్ముగవ్రాసినయట్లు చెప్పికో
నవునవుఁగాక రాయలె యహో!యటుచేసెడియంతనీచుఁడే? 56
తే॥ ఆసమధీధితినలమదాలసచరిత్ర । ప్రియతరంబుసత్యావధూప్రీణనంబు।
శస్తసకలకథాసారసంగ్రహంబు । జ్ఞానచింతామణీనామసత్కృతియును।
సరసరసమంజరిన్వ్రాసిసంస్కృతమునఁ। జేయఁగన్నట్టిమేటియుర్వీధవుండు।
నష్టదిగ్గజములమించునట్టిఘనుఁడు । విష్ణుచిత్తీయకవి కాఁడె?కృష్ణ!కృష్ణ! 57
చ. కవికులదీపకుండఖండ బుధోత్తమమండనుండుగా
నవిరళకీర్తిధాముఁడయి యష్టగజంబుల నేలుచుండిభా
రవికినిదుల్యమౌ కవితరాణవహించిన యాంధ్రభోజుఁడై
కవులను దారతమ్యమును గానఁగజాలని యంతమూఢుఁడే? 58
చ. అవుననికొందమన్న నొకరా? మఱియిద్దఱా? కోఁచులట్టుల
న్నవులుకొనంగలేర? బిరుదమ్ములనర్హుల కీయఁజూడనా

సుకవులపోరుతోఁ బ్రతుకఁజాలునె? యప్పటిరామకృష్ణుఁడే
యవియివిపాఱఁబెట్టఁగనఁడా? యతఁడూనినఁబత్తుపాతముల్.

తే॥ కానసంస్కృతాంధ్రీయవాగ్ఝరినవ్య। ధారఁబెద్దనగండపెండారమందె।
మంజుకల్పనాపూర్వప్రబంధరచన। నాంధ్రకవితాపితామహుండనఁబడియెను 60

తే॥ తచ్ఛరీరమకుసుమపేశలాచ్ఛసూక్తి। స్తుతసమానులనుత్తమశ్లోకుఁడగుట।
సర్వసమ్మతిబిరుదమొసంగియుండు। మనుచరిత్రమెంతకీర్తిని గడించె. 61

తే॥ తనకునంతఃపురమునకు మనసుఁగలిపి। యున్నతిమ్మన్న బుణము రాజుంచుకొనక।
య'ఘనచతురంతయానమహాగ్రహార'। వరబహూకృతిఁదాఁ దీర్చవడ్డితోడ. 62

ఆ॥ 'మనుచరిత్రమందుకొనిరాజు పెద్దన। పల్లకిఁదనకేలఁబట్టెయెత్తె।
నడిగినట్టియగ్రహారంబులిడె ముక్కు। తిమ్మనార్యుకంకెందిట్టఁడని'రొ. 63

తే॥ ప్రథమపఠనీయకావ్యమెవ్వనిదిచెప్పుఁడు। ప్రథమతాంబూలమాతఁడేపట్టఁగలఁడు
పెద్దనామాత్యుకర్తృకమద్దియుంచి। పారిజాతాపహరణమెవ్వండుసదువు?. 64

క॥ తెనుఁగునఁబాండితికుదురన్। మనుచరిత మెఱుందుచదువుమాత్రకకృతిపె।
ద్దననిఁక నిరసింపఁదగునె? । 'చనుగుడిచిరొమ్ముగ్రుద్దు' సామెతవలెనే. 65

చ॥ ఎవనికవిత్వమందెవని కెక్కుడుగౌరవముండనాత
త్కవికృతపద్యజాలముల గ్రంథములన్ స్మరియించుచుండిచే
స్వవిరచితమ్ములందతని పద్ధతులబ్బుటకొత్తకాదుకా
నివియననోటివట్టమగు నిర్మలుఁడాతఁడుచోరుఁడౌనొకో!. 66

క॥ 'పెద్దనవలెఁగృతిసెప్పిన। పెద్దనవలె'నంచుఁబెద్దపెద్దలెయనఁగాఁ।
బెద్దనకెరయొసరిడినను। బెద్దలుభూస్థలినిఁకేరువెలయుదురొక్కో!. 67

చ. మనుచరితమ్ముఁ 'జారుగుణభాస్వర మారయసత్కవీశ్వరా'
ఖ్యునిదివ్యకండనూనుకథఁ గొంచురచించుటసల్లసానిపె
ద్దనకవితాపితామహుఁడు దద్దయునిద్దపుఁగల్పనంబుల
'స్ఖనతరఘూర్జరీకుచయుగ క్రియగూఢముగాక ద్రావిడీ
స్తనగతిఁదేటకాకయుఁజాటుగు నాంధ్రవధూటిచొక్కపుం
జనుఁగవలీలగూఢతయుఁ జాటుతనంబును లేకయుండఁజె
ప్పినయదెపో కవిత్వమనిపించు' నటంచువచించుచున్నిద
ర్శనముగవ్రాసిమించినయుతమ్మను గాంచిననాడనాడమా
రవగతులాపెనంచునుదిరస్కృతి సేయఁగనౌనె? కాని 'త్రి
కృన' మదినొజ్జగానుభయకర్తృత నెంచుమభక్తిఁగొల్చువాఁ

దః నునిటుమార్గదర్శకపటుత్వ మహాత్వముఁ దానుగాంచిరౌ
ననతనితిక్కఁ గాంచమిజన స్తవనీయము వర్ణనీయమా. 6

ఆ. మనము మనచరిత్రఁ బఠియించునట్టులఁ। దానుజదివెనైన ధమ్మతండు।
కోరనైన మనకు నారీతియబ్బును। కోరకున్న నలనితీరదయ్యె॥ 6

Surana.

తే॥ పింగళికులీనసూరనఁ బింగళించి । తప్పు వెదకిరి గారుడంబొప్పగునొకో।
చెప్పఁదొలి కావ్యముగనని చెప్పవచ్చు। ప్రశ్న 'వైదికత'కిదె తార్కాణముగను. 7

తే॥ 'సర్వతోముఖచాతురీ' చర్యబహుళ। కావ్యనిర్మాతసూరనాఖ్యాకునసమ।
పుస్తకపోలకల్పితకలాపూర్ణ కథకు 'మార్గదర్శకమయ్యెను' 'మట్టిబండి'. 71

తే। సంస్కృతోత్తమప్రాచీనశాస్త్రిసమ్మ। తప్రకరణాగ్రిగణ్యశూద్రకకృతియది।
చారుదత్తుని వేశ్యవసంతసేన। యేకదాకథానాయిక! యేమి 'తప్పు'? 72

Other Poets.

తే॥ బ్రదికియున్నప్పైవేధించెఁ బండితులను । "నాలిపల్కులురాని తెనాలిరామ।
కృష్ణకవి" యిప్డుభూతమైరేఁ మననుచు। వెఱచివిడిచిరి కాకేలవిడువుకొక్కొ.!73

ఉ॥ కలలోవార్తలఁ జెప్పుమాత్రమున నొక్కండేనియున్దకుఁ బా
రలలోఁ జేరొక్కన వర్గ్గత న్గనమి సార్థక్యంబు నేఁడందెవ
క్త్రలస్వప్నోక్తకథావిధానములు బీదల్మాత్రమేదైరితి
ట్టులు తప్పింగద యిష్టదైవతము లెట్టుల్గట్టినన్జేర్తురా!. 74

తే॥ పేరుతలఁ పంగఁ బడనట్టి పెక్కురందు। తక్కువారివిధమ్ములు పెక్కులేల?
మాదిరికిఁ గూచిమంచితిమ్మనకవీంద్రుఁ। బీఠపురరాజసంస్థానపీఠమునను।
'రావునీలాద్రిమాధవరాయనృపతి। చేతఁ గవిసార్వభౌమవిఖ్యాతబిరుద।
మరిదినఘనుండ' నని చెప్పినాతఁడెంత। 'బీద' యొకోకుక్కుటేశ్వరాభిఖ్యుఁ డెటుఁగు॥

చ॥ కటకిలవార్తఁ జెప్పకయుఁ గాఁడొకొ కర్ణుఁడు చేమకూర వేం
కటకవికావ్యకర్తఁ ఘనునాథునిఁ 'గానఁ బరిగ్రహింపుమం'
చెటుఁ బ్రతిమాలెనో యెఱుఁగరే? సరిదానికి నేమిగానిలం
పటవడనబ్బునొక్కొ! 'ప్రతిపద్యరసాస్పద' రిద్విధానముల్. 76

Conclusion.

మ. చెలిమిన్గొల్చినసత్కృతుల్కృతులలో 'శ్రీ' యూఁసిపిఘ్నాని' నాఁ
గలుగన్జేయఁదువఁ తరాయము లనేకమ్ముల్ప్రితాపంబెదో!

కలిలోఁగొమ్మలుమొల్చెనీబ్రిటిషుక నిక్కంబౌనె యాచెంచువా
రలపైనో 'యొకకొమ్మ ఫెల్ప్సు'! బహుళగ్రంథజ్ఞుఁడా! విజ్ఞుఁడా! 77

మ. కవిరాజుల్ఘనరాజసత్కృతుల గాంచన్సత్కృతుల్లెప్పవా
నివరింపంజనిచాటుమాటు కలలన్నీ విచ్చిసాక్షాత్కృతు
ల్గవితాపుత్త్రి కలన్గ్రహింతువఁటిఁ కన్గైవల్యమేమిత్రమా! వై
ష్ణవశైవాకృతిదేవ! యీశ్వరుఁడవన్యద్రక్తయాసంబిద్దియే? 78

చ. గుణరహితుండవేయనఁదగు న్నిజమేలనఁగాక యున్న స
ద్గుణపరమార్థతత్త్వవిద కోవిదకర్తృకభర్తవయ్యుదూ
షణమొనరింపవానివిని సైఁపుదె? 'త్రొక్కినపుంతత్రొక్కి' భూ
షణమునుదొల్తసల్పమిల సత్కృతినీయమియందుచేతనే. 79

ఉ. భూతలమందు నగ్గికడుఁబూతమె యైననయుస్సుఁగూడి సాం
ఘాతికబాధనొందెడిని గాదొకొ? సమ్మెటపోట్లుతప్పునే?
యీతఱిఁబీఠికాపురమహీతల నాథుఁడహీనదానవి
ఖ్యాతుఁడెయైననీకవిసఖత్వము నిందితుఁజేయునేమొకో! 80

సీ. హైందవబాలవిద్యాశాలలెన్నియో స్థాపింపఁజేయుదేశాభిమాని
వేదశాస్త్రజ్ఞులవిద్వత్తతెంగి సత్కారమ్ములొసఁగువిద్యాభిమాని
ఆంధ్రభాషోద్ధారకాచ్ఛనిఘంటు రచనమొనర్పించు భాషాభిమాని
బహుళప్రబంధములవ్రాయించి కృతులందఁజాలువిద్వత్కవీశాభిమాని
ఆంధ్రకవ్యపరాధాన్వితాభిమాని
యానటంచునుగలనైనననఁదగునొకొ!
పాపకర్మమిదేటికిదాపరించెఁ?
బాపుకొనఁగాఁదవనేర్వుప్రాపుచేత. 81

తే॥ 'గురుల'తోఁదనువీరెంతగుద్దులాడి । పద్దులాడివనింతగాఁదద్దిపడరు ।
హద్దుమాలినయీవాఁతబుద్ధిఁదగిలి । పెద్దపిన్నలనొప్పించునిద్దముగను. 82

మ॥ సమకాలీనులఁదిట్టవారలును దచ్ఛాత్రితయున్న్మత్రవ
గ్గముఁబ్రత్యుత్తరమీయఁజూచెద రిఁకన్ప్రాచీనులన్దిట్టి వ
న్నెమలుల్వారికినాపులయ్యెదరు పృథ్వన్దత్కృతానేకకా
వ్యములన్గల్గినసారముం దెలియువారాబాలగోపాలమున్. 83

తే॥ 'ఒరిజినాలిటి'యనసైనగరిమ మెందుఁ । గలుగు నేరికినై సర్గికఁ బడగుట।
వారిచేతలెకోభించువన్నెకెక్కఁ। గాక'యిమిటేష'ననుసదిఘుశతఁగనరు. 84

తే॥ సురవిభూషణము స్వరేశుకవినింద । 'త్రొక్కి విడిచినపుఁడె తలం' చెక్కువులిటు।
దిక్కులెల్ల నుద్రోయుంగ దిట్టెకవులఁ । సుకవిబిరుదము తాఁ గైకొనఁగ నుండె. 85

ఉపసంహారము.

తే. బుధులు! రామకృష్ణులకిది భూషణంబొ దూషణమొ యని కొన్నఁడు మీరలెంచినట్లు
'హేమబిరుదాభిరాముల' యెడన గూర్చి నన్ను మించరె కేరుజనమ్ము నేఁడు॥ 86

తే. ఎన్న 'యేనకేనాప్యుపాయేన' యన్న పద్ధతిని బట్టి వీరు ప్రసిద్ధులైరి।
కాని యొకరీతి లోకోపకారులైరి । వీరికోసలపించినారు కవీంద్రవితతి॥ 87

క. 'గాసిప్స'ని యింగ్లండున । నాసీమను బూర్వకవులయపరాధంబుల్
వ్రాసినయట్టుల వ్రాయుట । యౌ, సరి, కాదన్న నిట్టులందురె? వీరల్. 88

తే. కాని కోపమ్ము యేమొ! నిక్కమ్ము వల్క । వ్యాజనిందలనేకములు పొసఁగుగాక
భూజనంబు లిదెంతుగ పూర్వమంచు । వారి యందెట్టి కతికలవాటు పడము. 89

ఆ. వ్రాఁతలరయుకోలఁది వ్యాజనిందను గూడఁ 'బొక్కి నట్టి పుంతఁ దొక్కి' రనిన
'దీనిభావమేమి తెరుమ లేశా' యంద్రు । విన'యు'లోపమందు విన్నయనిపులు. 90

క. హృదయము నుంచి దెయ్యైనను । విదితంబది కాక యున్న వివరింపంగా
మొదలిడవలెఁ గృతికర్తలె । పదిమందికిఁ దెలియఁ గ్రొత్త వ్యాఖ్యానంబుల్. 91

తే॥ 'ఆంధ్రలోకోపకారము నాచరింపఁ । దిట్లకొడిగట్టిరైన నిప్పట్టనిట్లు।
విస్మృతాఖిలపూర్వకవీంద్రచంద్ర । సారతరకీర్తిచంద్రికాసారసార।
సారసారస శూరులై సారెసారె । కల్లకల్లోలమగునట్టు లెల్లకవులఁ।
దానొనర్చిరి 'క్రొత్తనిందాస్తవంబు' । వారికిదియెయే క్షమాపణము సుంతు 92

తే॥ దీనవేడవి మత్కృతోద్రేకమునను । బ్రాక్కవీంద్రులయెడఁ బక్షపాతమునను।
బడవలసిపడ్డ యొగతాళి పలుకులున్న । రామకృష్ణుల నివి యంటరాదటందు।
ద్వేషభావమ్ము లేని నిర్దోషినగుట. (ఇదిపంచపాది) 93

తే॥ ఉభయసాహిత్యదక్షులీయుభయకవులు । రహిని బ్రాచీనులైనగీర్వాణకవుల
యొక్కయపరాధములు కూడ నొక్కి చెప్పి । యిట్టిలోకోపకృతి సేయ నెవ్వరింతు. 94

తే॥ బిరుదములు లేనివాఁడను బిన్నవాఁడ । 'దక్షిణామూర్తి శాస్త్రి' నాఁదనరువాఁడ।
రామకృష్ణులయెడ సోదరాదరంబుతోడి వాఁడ నెసుఁడి దయతోడఁ గనుఁడు. 95

సంపూర్ణము.

ఆంధ్రకవుల "యపరాధములు."

"శతావధానులు రామకృష్ణకవులు."

"తే॥ ఆంధ్రలోకోపకారము నాచరింప । భారతమ్మును నన్నయభట్టు తెలుఁగుఁ
జేయుచున్నాఁడు సరియె; బడాయి గాక । తొలుత సంస్కృతపద్య మెందులకుఁ జెప్పెడి! 1

క॥ నారాయణభట్టారకుఁ । గూరిమి సహపాఠిఁ జేరుకొని కొండాడన్
నేరిచిన నన్నపార్యుఁడు । వీఁడెడి గాకేమి? కొలఁదు విద్యాగురువిన్. 2

ఉ॥ వీర్యము సన్నయుం జెడును శ్రేయు గదక్కనమూఁడొ వాలుగో
మిర్యముఁ బట్టిపర్వముల మేల్మి సెపోలుపనాపధర్వణా
చార్యుని భారతంబు నిని పైఁ బకనన్నయ చేసినట్టిదు
ష్కార్యము ధీరగౌరవముఁ గాల్పదె? నిక్కము రేనియొక్కడన్. 3

తే॥ సరసకవిరాజు మంత్రి భాస్కరుని కన్న । నెక్కుడగువాఁడనని కదా యెఱ్ఱప్రెగడ
మెఱలఁ దెనిఁగింపఁబూనె రామాయణంబు । నూఱుఁ జేయను లేకుండ నూరక చెడ. 4

తే॥ పామరుఁడవో లేదిక్కనసోమయాజి । వెఱ దియాంధ్రీకరింపక విడిచినట్టి
భారతమ్మున వేర్వేఁ బట్టి కాని । యెఱ్ఱపెగ్గడ బండార మెవరెఱుఁగరు? 5

క॥ మనయెఱ్ఱన హరివంశముఁ । దెనిఁగించిన వాఁడు ముంచి దేనాచనసో
మనయుత్తరహరివంశముఁ । గనఁ జీయది యెంత చక్కఁగానున్నదిరా. 6

తే॥ అచ్చతెనుఁగుపదంబుల నిచ్చకొలఁదిఁ । బుచ్చితలతిక్కయన్వయమ్ములను బెట్టి
పాడుచేసెను నన్నయభట్టుదారి । యుభయకవిమిత్రులమ! త్రిక్కయొజ్జగారు 7

తే॥ తనకు సంస్కృతభాషలోఁ దగినశక్తి । లేమి మెఱుఁగఁగఁ దిక్కనసోమసీథి
యాట్టెబిగఁబట్టి యొకశ్లోకమల్లెఁ గాక । యుభయకవిమిత్రబిరుదమే ప్రభు వొసంగ? 8

క॥ తనమాట తనకె తెలియక । చని యొకసాలిని వాక్యసందర్భంబున్
విని యర్థమెఱింగినతి । క్కనపాండిత్యంబు కెఱయుడుగఁగ నేలా? 9

క॥ కొమ్మనకొమరునికయిలికుఁ । గుమ్మరిగురవయ్య లేఖకుండట! యిదియె
ల్లం బారాకయ్యనికొక । కొమ్ముగలుగు వెల్వవాఁ తుఁగుదిరినలాగో? 10

తే॥ గుఱుకులక్లిష్టుఁడయి విద్యఁ గఱవఁబోక । సహజపాండిత్యుఁ డనటం మసంబరపడు
పోతనామాత్యు నేరాజు పూజసేయు? । దేవళలవర్యులను గీర్తింప కేమి? 11

క॥ ఏకాలమందుఁ గాని । వ్యాకరణాదుల ప్రశస్తి బడసిన కవులం
జేకొంద్రు స్నృపులు? కొండ్రయు । వాకులినిఁ బాకులిన్ని వలికెను వారిన్? 12

ఆ॥ । పాడితవిత్త్వమల్లుఁ బోతరాజును గొండు । వేఁడుపిలిచి గారవింపఁగాను
వాలికుఁడయి రేఁగి యావసిక్త్వరులఁ ద్రొక్కె । సక్కఁ దాత్రికుపండ్ల నానుడింతి 13

తే॥ రావుసర్వజ్ఞసింహభూరమణుతోడ । చాక శ్రీనాథః విపాఠ్యభాముఁడేమొ
చెప్పితత్కరుణాపాత్రుఁ జేయుఁ పిదప । భోగినీదండకము నాఁడె పోతరాజు. 14

ఉ॥ ఊరును పేరులేక పడియున్న తజేక మడిగ్రుట్టుకొన్న టుల్
నేరము లాడుచుండెదర నేకులు లక్ష్యము గాఁగ నెట్టిక
న్కూఱితికేని సిద్ధపడి కొంచెపుఁ గార్యములాచరింతురీ
తీరు ప్రపంచమందుఁ గలదే మనపోతన నెన్న నేటికిఁ?. 15

తే॥ ఆంధ్రకవిచక్రవర్తులకందఱకును । నీపలుకుచాలు మేలుబంతియగుఁగాక!
తెలుఁగుసేఁతయొకా? స్వతంత్రించినీవు । చేసినదియేది? శ్రీనాథ! చెప్పకొఁగ 16

ఆ॥ మధ్యకల్లు పెట్టి మంజరీద్విపదలు । ల్నాటివీరచరిత నాఁ బెనఁచితి
వదిస్వతంత్రకావ్యమనియేరు మెచ్చిరో । సంగతెనో! కమలనాభపౌత్ర! 17

తే॥ ఎఱచిఁ దినువారలేనియు నెన్ను పెద్దరు । గట్టుకొందురె? శ్రీనాథకవివరేణ్య
సానికూఁతులతగులమీఁ శానునకును । బలికితి సీనీస్వభావము బయలు గాను! 18

తే॥ టంకములఁ దీర్థమాడికడాసిగిన్ని । లందు భోజనమొనరించియుం దలంబు
లెక్కఁ దిరిగిన గొప్పకవీశ్వరుండె । యా ను శ్రీనాథుఁడు గుణాఢ్యుఁడగునొ? కాఁడొ 19

తే॥ ప్రాలుమాలిక చేఁ దాళపత్త్రిపుస్త । కాటవుల సర్థపుం దెరువాట్లుగొట్టి
కొంటెతఁ బకుసనికుక వినిగొసరి తిట్టె । పెద్దనయొనర్చినట్టి తప్పిదము సదియొ. 20

తే॥ మారనకథావిధానముఁ జూఱలాడి । కోడిశ్రీనాథు పెరువులఁ గొల్లగొట్టి
మనుచరిత్రంబొనర్చి పెద్దనగడించె । నాంధ్రకవితాపితామహుండన్న బిరుదు 21

ఆ॥ మనుచరిత్రమందుఁ గొని రాజు పెద్దన । పల్లకీఁ దన కేలఁ బట్టెయెత్తె
నడిగినట్టి లగ్రహారంబులిడెమిక్క । తిమ్మనార్యుకంబెట్టెఁ దనిగొను? 22

తే॥ తనకు సంతోషపురముసకు మనసుల దు । సెడమడుగు పుట్టముద్దులొ లెక్కఁజేసినదులను
పారిజాతాపహరణంబుఁ బల్కె మాని । సట్టితిమ్మన బుణము రాజెట్టుతీర్చె?. 23

తే॥ కృష్ణరాయఁడు చేసినవిష్ణుచిత్త । కావ్యమందలి భావము కాఠిన్యమొయఁగు
నెన్నిమాఱ్లు పఠించిన నెఱుకపడదు । నట్టి పాషాణపాక మెవ్వండుసదువు? 24

తే॥ శ్లేషకావ్యంబుఁ జేసి విశేషయశముఁ । గనినపింగళినూరనగదుకువాఁడె
కానిశుభమస్తనియ దేమి? గారుడంబుఁ । దెలుఁగుఁ జేసినవాఁడు పై దిరునిపగిది 25

తే॥ కవసథోరణి కల్పనాగౌరవంబు । శబ్దసౌష్ఠవమును లెస్స సంబరంబె;
భోగఁపుఁబడంతులా కళాపూర్ణకథకు । నెత్తినపరిధానసాయి? కెంతతప్పు! 26

తే॥ తగనిగర్వంబునం జేసితన్నుఁదానె । పొగడుకొనువాఁడటంచుఁ జెప్పుదురు గాక
నాలిపలుకులు రావు తెనాలిరామ । కృష్ణకవినోట బంగారుగిలకదీట 27

తే॥ ఒకఁడు స్వప్నప్రకారమునుగ్గడింప । నెల్లవారలకుఁ గలలె తెల్లవార్లు
నవ్వుదురనుతలంపు లేదెవ్వరికిని । పేరుకొననేమిటికినట్టి బీదకవుల? 28

తే॥ దేవళప్రార్థనంబును దేశనగర । రాజవర్ణనములు కథారచనయంత
త్రొక్కి విడిచినపుంతయే దిక్కుమాలి । కవనముం జెప్పదిగిన ప్రజ్ఞానిధులకు 29

క॥ గాసటబీసట వేలుపు । బాసం బతియించి మాంధ్రభాషాగ్రంథా
భ్యాసము లేకయె తెలుఁగులఁ । జేసెదమనుచుంద్రు బుధులు సిగ్గిలుఁగరొకో? 30

తే॥ పూర్వకవిరాజులకు నిదిభూషణంబొ । దూషణమొయని కొనుఁడుమీరెంచినట్లు
నన్నయాదులపట్ల మాకన్నఁ గూర్మి । గలుగు వారలు లేరు జగమ్మునందు 31

తే॥ మద్రనగరాంధ్రవిద్వత్సమాజదత్త । నూత్నవిషయక్రియాలబ్ధరత్నఖచిత
హేమపదకదాభిరాములు రామకృష్ణ । రచయితలు పీఠపురయువరాజగురులు." 32

"భరతవాక్యము"

తే. ఇతరకృతులందును గతానుగతికులగుచుఁ । గవులనుతిసల్పు వారలీకవులుఁగొర
వమ్ము లేమిని గాదిట్టి వ్రాఁతవ్రాఁత । కుడిచి కూర్చుండనొకయప్పుకొంత్రొత్త త్రోవ
తోఁచియుండును ద్రొక్కనాలోచనంబిఁ । కంతమొదలిడఁ బప్పులోనడుగు వేసి
రైనదొక్కటితలఁచినదగు యనొకటి । కవులనిందించినారులోకాపవాద
ములఁ బ్రదర్శన మొనరింప మొదలిడియును । హృదయగతమిదిబాగుగ నెఱుకపడమి
సరసులకుఁ దోఁపనయ్యాదివిరసముగను । బరసములు స్వపక్షప్రతిపక్షభేద
మగయఁ బోక పండితులుఁ బామరులుఁ గూడ । నైకకంఠ్యంబు గాఁ బల్కలోకమిట్లు
లోపమేరికొ వర్తమానారోపణంబు? । కవులకాలము మంచిది కాకయుండుఁ
జెప్పఁగూర్చున్న వేళావిశేషమొండు । నైనదైవదికానిందు దీననిందు
పండువెన్నెలకులకుండు దండికవుల । పిండుయుకమానవుఁ గళంకముందునొక్కొ!
కానియపరాధకర్తలు కలుగఁ జేయు । నట్టియాందోళనముఁ గూడ నడఁగిపోయి
యెల్లవారల హృదయముల్ చల్లనగుతఁ । గవితసత్కృతినిర్మాణఘనత గనుత॥ 96

"ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః"

నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః

పండిత కవివరాభిప్రాయములు.

1 శ్రీకోరాడ దుర్గానాగేశ్వరశాస్త్రులుగారు. బందరు.
నోబుల్ కాలేజీప్రధానాంధ్రోపాధ్యాయులు.

శ్లో॥ మేధాపూర్వకమూర్తికాస్త్రి జగమ్రక్షితదక్షిణాంకాంచిత । పాణ్యోర్వాదవిభాసిభాషణ సముద్ధర్తాప్తికారోక్షిత । కాళిందీతుహినాంతరీక్ష కురుభిక్షుధ్యస్పిగోలాచితా । యేసంతిప్రకరాభకంతు సతతంశ్రీభోగ్యమహాంతస్తవ॥ * * *

---

2 శ్రీచెల్లపిళ్ల వేంకటశాస్త్రులుగారు. కడియము. ప్రసిద్ధశతావధానులు, మున్ను బందరు హిందూహైస్కూలు తెలుగుపండితులు.

ఆశీర్వచనములు * * నిన్న నీవు వెం॥ రా॥ ఆంధ్రకవులయపరాధములపై వ్రాసి యచ్చొత్తించిన 'ఆంధ్రకవిప్రశంస' యను పుస్తకము చేరినది. * * నిన్నటిరాత్రికొంతయుం దెల్లవారుజామునఁ గొంతయును గాఁ బుస్తకమును జదివితిని. ధారస్వాత్మసామిలంద్రి గారియందలి భక్తిని స్ఫురింపఁజేయుచు శ్లాఘ్యముగానున్నయది. ఖండనవిషయకమగు నత్తులు యుక్తియుక్తములై కటుకములుగానున్నవి. అపరాధకర్తలనుగూర్చిన మందలింపులు కటువుగాలేక పండితగౌరవమున కర్హములుగానున్నవి. తత్త్వమకవిషయమగు పద్యముకూడఁజాలసరసముగనున్నది. ఆపద్యమున వాడినసామెతయేమి యితరస్థలముల వాడినసామెతలేమి మనోహరములుగానున్నవి కవిత్వమునిర్దుష్టమై సంస్కృతాంధ్ర వ్యాకరణముల హద్దులమీఱకయే యున్నది. * * *

---

3 శ్రీశేషాద్రిరమణకవులు. గంపలగూడెము.
శతావధానులు, కుమారరాజావారి యాస్థానకవులు.

తాముదయతోఁ బంపిన 'ఆంధ్రకవిప్రశంస' చేరినది. మీరొనరించినవిమర్శము యోగ్యముగఁ బఠనీయముగనున్నయది. ఎట్టిప్రగడవిషయమునింకఁ బెంచవలయునని మాతలంపు. రామకృష్ణకవులు తామొనరించినవి వ్యాజనిందలనిపలోక్తులని యిటీవలఁ దప్పించుకొనఁజూచిరి కాని యామార్గమును మీపీఠిక యడ్డగించుచున్నది. మనమందఱము 'ఆంధ్రి

వులయపరాధములు విమర్శించినవారమేగాని ప్రత్యేకించి మాయభిప్రాయముఁ దెలుపఁబని యుండదు. మీకవిత సరసంతముగ ప్రౌఢముగనున్నది. విమర్శనముగూడఁ బూర్వపక్షము చేయ నవకాశముగానరాని యుక్తులతోఁ జెప్పి మీకుంగల పూర్వకవ్యభిమానము వెల్లఁ జాటుచున్నది.

---

4 శ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులుగారు. కాకినాడ. సుప్రసిద్ధ విమర్శకాగ్రణులు, సంస్కృతాంధ్రహూణభాషా విశారదులు.

మీరుదయతోఁ బంపిన గ్రంథరాజమును జూచితిని. బ్రహ్మశ్రీ రామకృష్ణకవులు తమయిచ్ఛవచ్చినట్లు పూర్వకవులనుగూర్చి వ్రాసియుండఁగా మీయిచ్ఛవచ్చినట్లు మీరు వ్రాయుటకధికారములేదా? మీయూహలను మీరుబాగుగా వ్యక్తీకరింపఁ బ్రయత్నము చేసియున్నారు. వారికబ్బములోఁగూడ మీకబ్బమును నాచంద్రార్కముగా లోకమున వెలయుఁగాక.

---

5 శ్రీవడ్డాది సుబ్బారాయుఁడు పంతులుగారు. రాజమహేంద్రవరము. గ్రంథకర్తలు. మున్ను గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజి పండితులు.

తాము పద్యాత్మకముగా విరచించి ముద్రింపించియుంచిన 'ఆంధ్రకవిప్రశంస' యను తమచిన్నిపొత్తమునందుకొని చదివితిని. సర్వసామాన్యముగాని కవనసామర్థ్యమును భగవంతుఁడు తమకుఁ బ్రసాదించినందులకు దానిని దుర్వినియోగము చేయక కృతజ్ఞతాప్రకటనార్థముపయుక్తముగావించి సార్థక్యమునొందించినందులకయి మిమ్ముఁ గొనియాడుచున్నాను.

---

6 శ్రీ వేదాల రంగాచార్యులుగారు. బందరు.
నేషనల్ కాలేజి సంస్కృతాంధ్రోపాధ్యాయులు.

శ్లో॥ మేధాపూర్వకదక్షిణాంతర లసచ్ఛ్రీమూర్తిశాస్త్రీన్ సఖే। మేధాయుగ్ఘన ధాన్యకీర్తి కవితాసంపత్తిమత్యుజ్జ్వలాం। ముక్తిశ్రీర్భగవాన్ప్రవృత్తమ హరిర్మాతాపి తాచేత్యథా। దేయాస్తామనుకంపయాఖిల షితశ్రేయాంసిభూయాంసి తే॥ కం॥ పండితనూనుఁడవయ్యును। 'బండితపుత్త్రుఁడవు' గాక ప్రౌఢిమవిద్వన్మండలినుతికర్హుఁడవై। గండఁడవై వెలసితీవఖండితకీర్తిన్॥ క॥ ద్రోణునకశ్వత్థామప్ర। వీణుఁడుజనియించికీర్తి వెలయించినటుల్। జాణయగుజనకుకీర్తికిఁ। గాణాచివెయగుదుఁగీర్తి గడియింపుమిఁక౯॥ క॥ హృద్యప్రబంధరచనా। విద్యోతత్పూర్వకవివివేకంబదిసీ। పద్యమ్ములఁగ నఁదగుఁగా। యుద్యోగముచేతఘనతనొందుము వేగన్॥

7 శ్రీమాదిరెడ్డి గంగారావునాయఁడుగారు. బందరు.

నాటకగ్రంథకర్తలు, ప్లీడర్ తహస్సీల్దారులు.

తాముదయతో నిచ్చిన 'ఆంధ్రకవిప్రశంస' యనుచిన్న పొత్తంబును జిత్తమలరఁ జదివితిని. రామకృష్ణకవులిట్లు వ్రాసియున్నారని కర్ణాకర్ణికగా వినియుంటినే గాని యద్దాని నింతవఱకేఁ జదివియుండలేదు. ఇప్పుడు* *ఆమూలాగ్రముగఁ జూచితి. మీగ్రంథశైలిమాధుర్యంబునకును మార్దవంబునకును సంతసించితిని. విమర్శనము నిష్పక్షపాతముగఁ జేయఁబడినది. ఈవిషయమును రామకృష్ణకవులు 'దేశభక్తి' యనుశీర్షికలోఁ దమవివ్యాజనిందలని తప్పుకొనఁ జూచుచున్నట్లగపడుచున్నది. కాని తామన్నివిధములను ముందే సవిమర్శముగఁ జర్చించివదలియున్నవారు. ఇట్టిమీకవిత్వములోకమందు ఆచంద్రార్కముగ వెలయుఁగాతమని ప్రార్థించుచున్నాఁడ.

---

8 శ్రీరాజా శ్రీవిక్రమదేవవర్మగారు. విశాఖపట్టణము.

నాటకగ్రంథకర్తలు, క్షత్రియప్రభువులు.

మీరలత్యాదరముతో నంపించిన 'ఆంధ్రకవిప్రశంస' ను జదివి కడుముదమొందితిని. అది మృదుమధురపదములతో నతిసమంజసముగా రచింపఁబడినది. 'ఆంధ్రకవులయపరాధములు' వంటివ్రాఁతలను ఖండించుట నిజముగా వానికొక కొంతగౌరవంబును గలిగించుటయే. అట్టివి యపఠనీయంబులు మఱియు నవిమర్శనీయంబులు.

---

9 శ్రీముత్తరాజు సుబ్బారావుపంతులుగారు M. A. L. T. బందరు.

గ్రంథకర్తలు. హేమబిరుదాభిరాములు. నోబుల్ కాలేజి ప్రొఫెసరులు.

భవత్ప్రణీతంబగు నాంధ్రకవిప్రశంసయను రామకృష్ణకవుల 'యాంధ్రకవులయపరాధముల'ఁ గూర్చిన విమర్శనమునందుకొని సాంతముగాఁ జదివి సంతసించితి. ఆకవులీయపరాధముల* ప్రచురించిన నాఁటినుండియు* **సభలయందును బత్రికలయందును ఖండించుచున్నారు. ఈయాందోళనమును దిలకించి యొతక్కవులు తమవ్రాఁతలు వ్యాజనిందలనియు చలోక్తులనియు వ్రాసి సమర్థించి తప్పించుకొనయత్నించుచున్నారు. *అయ్యది నాకు దుర్లభమని తోఁచుచున్నది. మీగ్రంథమున వారట్లు తప్పించుకొనుట కావంతయు నవకాశము లేదని చూపియున్నారు. చక్కనిపద్యముల ముద్దులొలుకు ద్రాక్షాపాకమున నీయపవాదముల యుక్తియుక్తముగా ఖండించియున్నారు. మఱియు నాయపరాధములఁగూడ నిందు

యున్నందుచే నెంతయు నుపకారము నొనర్చిన వారైతిరి. మీగ్రంథ మాంధ్రభాషాభిమానుల కందఱకుఁ బఠనీయము. అందఱు దీని నాదరించెదరని నమ్మెదను.

10 శ్రీకాశీ కృష్ణాచార్యులుగారు. గుంటూరు.

అవధానిశిరోమణులు. టవున్ హైస్కూలు సంస్కృత పండితులు.

ఆశీర్వచనములు, మీపొత్తమును బూర్తిగఁ జదివితిని. కవిబ్రహ్మలనఁదగు మహామహులమీఁద నొరులొనర్చిన యపవాదము చక్కఁగ నిర్మూలింపఁబడియె. కడుసంతసించితిని. * * *

---

11 శ్రీచిల్లరిగె యోగానందయ్య పంతులుగారు. రాజోలు.

గ్రంథకర్తలు, బోర్డుహైస్కూలు తెలుఁగు పండితులు.

ఉ॥ శ్రీవిలసత్ప్రబంధకృతి శేఖర సత్ప్రవపోతమాత్యుఁడా । భావమెలర్చనీవనుచు భవ్యమహాంధ్రకవి ప్రశంస * * ను శ్లాఘనిధి నామకృష్ణులిల నాగగుణాకరులార్య ధర్మవిద్యావిపులాచ్ఛ కీర్తులమరాలుఁదు సంస్థితసత్కవీంద్రుల ప్రాకటముంబోలి లేనియపవాదము నెంచి కలంచ నెంచమే । ధానిఁ గావుటన్న కవితావనితా కలితాచ్ఛకీర్తినై । గౌరా విమలాత్మ! శిష్టసుజనోత్తమ మిత్రమ! యుక్తియుక్తమ । దాఖ్యనముపత్కపాతగతి వాసిబుధేంద్రులు మెచ్చఁజెప్పితి । వీవిధి నేఁడు శక్తుఁడు గచింప సురాంధ్రకలావిశాలుఁడై । * * మావిభుఁడిచ్చుఁ గాతన సమానసుఖ స్థితులెప్డు నీకిలన్॥ * * *

---

12 శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు. విజయనగరము.

గ్రంథకర్తలు, సుప్రసిద్ధహరికథకులు.

క॥ నక్కలు బొక్కలు వెదకు। న్గక్కలు చెప్పులను వెదకు గల్లల వెదకున్ । గొక్కులు లెక్కడనైనన్ । దక్కువు * * తప్పులె వెదకున్॥ గీ॥ పోతనామాత్యకవి పుంగవుస్మరించి । పరిహసించిన యల్పవిద్యాంసులకిటు । బుద్ధి చెప్పుము దక్షిణామూర్తి నీవు । బ్రతుకుమా హాయిగా శతవత్సరములు॥

---

13 శ్రీవొంటటి రామనాథశాస్త్రులుగారు. వేంకటగిరిటౌన్.

ఆర్. వి. యమ్. హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

ఆంధ్రకవుల యపవాదములఁగూర్చి మీరుచేసినవిచారణ న్యాయమైనదిగానున్నది శ్రీపోతనన్నగారిగ్లను ఖండించి చేసినవిమర్శ మిక్కిలి శ్లాఘ్యము. * * క॥ కలగూర గంపయైనఁ బను । తెలుఁగుగనోకదారిఁజేసి తెలువుబుధులకున్ । బలుభంగి వందనంబుల । కలుపఁగ తెలిందదేశమను గీతలఁపన్॥ గీ॥ ఆంధ్రకవులతిప్పలనికొన్ని కల్పించి । కొంపఁగా నెంతక్కువేమి । కైలుమీదఁబోవు రాజులఁగని దారిఁ । బోవుటెల్ల వాఁడు పాడి

చినట్లు॥ శ్లో॥ వీరఃఖదీనస్యాలసికి । వాళలు సద్గ్రంథగచనః బహిష్కరుడై । నేను అంచు టధరనుప । కారికి నపకార మొనరఁగాఁ జేయుటయా॥

---

14 శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులుగారు. రాజమహేంద్రవరము. కవిరాజ బిరుదాంకితులు, బహుగ్రంథనిర్మాతలు.

పిటపురమందుఁ గల మిత్రుల మనివింపుకొను రామకృష్ణాఖ్యులు వ్రాసిన యాంధ్ర కవుల యపరాధములను వ్యాసమునుగూర్చి మీరువ్రాసి ముద్రించిన "ఆంధ్రకవిప్రశంస" యను పుస్తకము సాకల్యముగాఁ జదివితిని. మీరు కవులఁగూర్చి ప్రశంసించుచు శాంతముగాఁ బ్రసంగించినారు. చక్కఁగా నేయున్నదిగాని, తిరిపట్ల శాంతభావము తొందర పాటాభిప్రాయము * * మీగ్రంథము చిన్నవాండ్రు వ్రాసిన పద్యములు వ్రాసితిరి. మొదట నాంధ్రపత్రికలో వ్రాసినందులకే లోకము శోకించి యాభాగమును జించివేయ వలయునని తీర్మానములు చేసికొనుచుండఁగా మీరు మరల నిట నుదాహరించుట శోచనీయము * * మీధరణవాక్యము స్వప్నమా? లేకున్నఁ "గవులు క్రొత్త పుంతఁ ద్రొక్కఁ దలఁచి తుదకిట్లు వ్రాసినా"రని మీకెట్లు తెలిసినది? వారట్లు తలఁపలేదు. తలఁపనప్పుడు మీరిట్లువ్రాసి వారికింత సౌభాగ్యత గలిగింపనేల? కవులనుగూర్చి త్రికరణశుద్ధిగా నిట్లు వ్రాయవలయునని వారు వ్రాసినారు. ఇట్లు సభలోఁ జెప్పినారు. సమర్థింతుమని కూడఁ జెప్పినారు. కావున మీకిట్లు వ్రాసితిని. చిత్తమునందు దీనికి మఱియొకగతిం దలఁపకుఁడు * * *

15 శ్రీ అద్దేపల్లి సోమనాథశాస్త్రులుగారు, కల్లేపల్లి, తర్కవ్యాకరణ నిపుణులు, తపోధనులు, చల్లపల్లి సంస్థాన పండితులు.

ఆశీర్వచనములు. నీవంపిన యాంధ్రకవి ప్రశంస సాంతముగఁ జదివితిని. అనేకుల ఖండనములె వినిపించుచుండెఁ గాని యసలు వారి యపరాధములు నేను జూడనైతిని. ఇందువలన ముద్రింపించినది మంచియాలోచనగల విషయము. ఆయాస్థానకవులకుఁ బూర్వ పుణ్యవశమునఁ గవితాధారయు మంచి యండయుఁ జిక్కినందులకుఁ దాము తరించుమార్గము చూచుకొనక యపనికిమాలిన ప్రకటన మొనర్చినది చాలనింద్యము. పూర్వమొక యుద్రేక మడఁచుటకు శ్రీవిష్ణ్వంశ పరశురాముఁడు వెలసినట్లిపుడిందులకై పూర్వకవీంద్రాంశనీయం దేర్పడిన దనఁదగియున్నది. నీకవిత్వము సర్వవిధములను జాలముద్దుగను మిగుల యుక్తి యుక్తముగనునున్నది. 'మహోత్క' యనుదిద్దుబాటొందక 'యశోత్క' యున్నదైనను నున్నదనొక్క తప్పెవఁబట్టియుందుము. ఇపుడదికూడ లేదు. వారినిమందలించినవరుస మిక్కిలి పొందికగనున్నది. వారలిప్పటికైన బుద్ధిమంతులై ఖండనముండవాదులకుఁ దలపడ కనితము నీవొనర్చినయీశాశ్వతగ్రంథమునకు మెచ్చికొని యితర పండితకవిమండలియు నింక మీఁదటఁ గాంతింపుమనియు దీనంజేసి నీధరణవాక్యము సార్థకమగునని యాశీర్వదింతుము.

---

16 శ్రీమద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు. నర్సారావుపేట.
ప్రబంధకర్తలు. చతుర్విధకవితానిపుణులు.

తమరు దయతోఁ బంపిన పొత్తమును వీక్షించి యమందానందమునొందితిని. మీరన్నట్లు శ్రీరామకృష్ణకవులు 'పూర్వకవిప్రజ్ఞాముల నెల్లగను' మతిమతిస్మృతికివచ్చినట్లుచేసిరని ననుకొనవచ్చుఁగాని మార్గమాత్రము నింద్యముగఁ గనుపట్టుచున్నది. ఉ॥ ఆంధ్రకవీంద్రనిందనమను నట్టి నిజాడ్యమెకందుపుట్టి యీ । యాంధ్రజగంబుపై వెడలె నందులకెంతయు భీతిపుట్టెఁబు నం । దాంధ్రకవిప్రశంసయను నామధనుద్ధవిలెంబ్రశస్తమై । యాంధ్రభిషగ్గణంబులొనిరయంబున దీనులఁ బ్రోచుటొప్పుగుఁ॥

17 శ్రీభమిడిపాటి సూర్యనారాయణశాస్త్రులుగారు. తుని.
హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

తావకీనంబగు 'నాంధ్రకవిప్రశంస' యను పొత్తము నామూలాగ్రముగ శ్రద్ధతోఁ జదివితి. అత్యద్భుతమగు శైలి ధారగలిగి యతిమనోహరంబై తత్కర్తమేధాదక్షతామూర్తియే యగునని వేనోళ్లఁ జాటుచున్నది. ఎఱిఁగి యెఱిఁగి యు నాంధ్రకవులగుణముల నపాధములుగ వర్ణించిన రామకృష్ణకవులు స్వోత్కర్షోద్ఘాటనకయియట్లు వ్రాసియుండిరిగాని మహామహులును కవిబ్రహ్మలునగు నన్నయ, తిక్కన, శంభుదాస, పోతన, శ్రీనాథ, సూరనామాత్యులకన్నఁ దాము మిన్నగఁ గబ్బములు కూర్చువారలును గారు. వారి దోసంగులఁ గనిపట్టు సమర్థులును గాని వానిగ్రహించి విమర్శించిననేరములె తెలుపుచుండనట్టి వారి స్వోత్కర్షలఁ గని సంతసించువారెవరు? గుణగ్రాహులు గుణములఁ గందురు. దోషైకదృక్కులు దోషముల వెదకుచుందురు. అట్టివారలు గుణములనుసైతము దోషములుగఁ దమ యుక్తివాదములచే మార్చుచుఁ 'దనకంపుకమకింపనునట్లు' మురియుచుందురు. ఒరులేమి చెప్పిన వారికి రుచింపదు.

---

18 శ్రీనేమాని వేంకటనరసింహశాస్త్రులుగారు. బరంపురము.
కావ్యతీర్థులు, పురాణతీర్థులు, కల్లికోటకాలేజిపండితులు.

తమరు దయతోఁ బంపిన "ఆంధ్రకవిప్రశంస" అను గ్రంథరాజమందినది. సాంతముగాఁ బరికించితిని. మీకవిత్వశైలి మిక్కిలి మనోహరముగానున్నది. అందలి యుక్తిప్రాయములు పండితాదరణీయములు. కాని రామకృష్ణులు 'కవులయాపరాధము'లని పేరిడి వ్రాసిన పద్యములు చమత్కారముకొఱకు వ్రాయఁబడినటుల నూహింపవలెను. హాస్యరసావి

త్యాగమునకుఁ బాటుపడిరి కాని హాస్యరసాభాసము కలుగుచున్నది. కవులు వినాయకు నిఁ జేయఁబోయి వానరమును సృజించిరి. * * *

---

19 శ్రీగ. సత్యగోదావరిశర్మగారు. మద్రాసు.
మైలాపూర్, సెంట్ తోమస్ హైస్కూలు తెలుఁగుపండితులు.

ధారాళమగు శైలియు హృదయరంజకములగు భావములును గలిగి మీచిన్న పొత్తము పూర్వకవులయంతరాత్మలయందలి విచారముఁ దొలఁగించియుండును. బ్రతికి యుండినకాలమున 'నిరంకుశాః కవయః' అనుపలుకును సార్థకపఱచి గ్రంథరచనచే నక్కజమగుకీర్తి గడించి శాంతులైనకవుల యపరాధములు తడవుటయేతప్ప. లేనివితడవుటను గుఱించి మీపొత్తము బోధించుచున్నది. అద్దానికిఁ బూర్వకవులే కాక యాధునికులును మీకుఁ గృతజ్ఞులు. * * *

---

20 శ్రీపరిమి నరసింహశాస్త్రులుగారు. మచిలీపట్టణము. వైయాక రణులు. హిందూహైస్కూలు సంస్కృతోపాధ్యాయులు.

శ్లో॥ శ్రీమన్నాదెళ్లాన్వయ పురుషోత్తమగురూను రేవతీతుల్యః । గుణవాన్గుణదోషజ్ఞో ధీమాన్ కాత్మనాయుష్యసౌతి భావనక్తి॥ ౧॥ మాఘకైహైందవవిద్య శాలాప్రియాశ్యపర్గగణనీయః । బాలోప్యయఁనిసర్గాత్కవితాగుణదోషవిద్విశేషజ్ఞ॥ ౨॥ పూర్వకవిదూషణాన్యయమపనాసోధుఁ సకిన్నవన్న చిరాత్ । యదిదం కృతివాం సదతీవానంద్యాం పూర్వప్రభూషణం శ్రేయః॥ ౩॥ అగ్లత్వాత్స్వసత్వాంతప సోమాహాత్మ్యకౢప్తికదంహి । దోషజ్ఞో పిహిదోషాన్మాస్వే పాంప్రకటయన్నదోషజ్ఞః॥ ౪॥ తస్మాత్పూర్వకవీనాంకవితాగుణవత్త్వవాదదూషణోయం। నాదెళ్లదక్షిణాస్యేదీర్ఘాయుః ప్రాప్నుయాత్తథాపుత్రాన్॥ ౫॥

---

21 శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారు. అనంతపురము.
కాలేజి ప్రధానాంధ్రోపాధ్యాయులు.

మీవిమర్శమయిన 'యాంధ్రకవిప్రశంస'ను జదివి మిక్కిలియానందించితిని. అందును బోతరాజును గూర్చి వ్రాసినపద్యములు మఱియు హృద్యములై యున్నవి. మొత్తము మీఁదఁ గవితాశైలియుఁ జాతురియు మీభావసుకవిత్వ విభవమునకు సూచకములయి నాయుల్లమలంకరించినవి. * * *

---

22 శ్రీమల్లంపల్లి మల్లికార్జునారాధ్యులుగారు. పెడన.
ప్రబంధకర్తలు. ఒకపుడు బందరుహైస్కూల్ తెలుఁగుపండితులు.

తాము నాకు దయచేసిన గ్రంథమును జూచితిని. అది కృతజ్ఞ జనసమాదరణీయంబగు వినయంబును మృదుమధుర గంభీరశైలీవిరాజమానంబగు పద్యరచనయుఁ గలిగి మిక్కిలియా

వర్ధిల్లఁజేయుచున్నది. మహామహులు జగన్మాన్యులు ననఘులునగు నన్నయాదిమహాకవుల కనపరాధములను బ్రతిపాదించిన మహావిద్వచ్ఛిరోమణుల జగద్విలక్షణ ప్రతిభాప్రభావంబు గర్హింపఁబట్టిన నిగ్గళప్రవృత్తి ప్రతిరోధకంబగు పద్యగద్యరచనలని నాయభిప్రాయము. * పరమేశ్వరుఁడు తమకుఁ బరిపూర్ణాయురారోగ్యైశ్వర్యములొసంగి మఱియు ననేకమహాకావ్యములను జేయించి జగత్తునుపకరించుఁగాత.

---

23 శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు. కడప.

మహాకావ్యకర్తలు. హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

తమరు కరుణాపరతంత్రమతులరై పంపిన "ఆంధ్రకవిప్రశంస" యను పొత్తమును తమిఁ జదివితి. తమపద్యములు సత్కవిమణిమనోహృద్యములు పూర్వకవులయందుఁ దమభక్తిప్రపత్తి సనీయము. తమప్రయత్నము శాశ్వతయశోదాయకము. పసులగాషించుటకుంగా కొత్తప్రాచీనకవులయందు ద్వేషముగలవారి వాక్యములు నిస్సారములని లోకులకుం దెల్పుటకుఁగాదె మీరాగంభించిన యీగ్రంథము సన్మనోహృద్యముగాదని యెవరనఁగలరు? తమరు "చిన్నవాఁడ" నని చెప్పుకొంటిరిగాని పాండిత్యమునఁగడుం బెద్దవారలే. మన పెద్దలఁబోలిన వారలే. తమయీప్రయత్నము తమకనంతశ్రేయస్సొసఁగుఁగాక.

---

24 శ్రీ జి. శ్రీరామశాస్త్రులుగారు. చిత్తూరు

బోర్డుహైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

తమరుపంపిన 'ఆంధ్రకవిప్రశంస' అనుగ్రంథమును నేనామూలాగ్రముగాఁ జదివియానందించితిని. అందలి శైలి ధారాళమై యతికఠినంబును శిథిలంబునుగాక మృదుమధురపదభూయిష్ఠమై పండితపామరహృద్యముగ నున్నయది. సమయోచితంబుగ లోకోక్తులఁ బ్రయోగించుట యెంతయు శ్లాఘ్యము. ఇయ్యది పూర్వాంధ్రకవిపుంగవుల నిజస్వరూపమును బ్రకటించుటయేకాక వారియెడఁ దమకుఁగలపక్షపాతమునుగూడ స్పష్టపఱచుచున్నది. భాషాభిమానులీగ్రంథము నాదరించి తమకిక్కడు ప్రోత్సాహమొసంగుదురుగాత. ఇట్టి బహుగ్రంథములరచించుట కా భగవంతుఁడు మీకు సాయపడును గాక.

---

25 శ్రీ బేతపూడి ప్రకాశారాధ్యులుగారు. బందరు.

సంగీత సాహిత్యనిధులు. హిందూహైస్కూలు తెలుఁగు పండితులు.

ఉ. చారుకవిత్వగేయకవిజాలము నెన్నుట మున్ప్రశస్తమై। సూరిజనాళికిన్మిగులసొంపగు నాంధ్రకవిప్రశంసయు। న్వేరిట నో పుస్తకముఁ బ్రీతిగఁ గాంచితినీకవీశువా। గ్వైభవసర్గళంబగుచుఁ దద్దయుముద్దులఁ గుల్కుచుండె నుష్కళ॥ తే॥ దక్షిణామూర్తి కవిసల్లక్షణముగ। నాంధ్రకవులప్రశంసనా నతిశయిల్లు। పుస్తకముఁ జేసె బుద్ధి పెన్మూర్తి మెఱయ। మధురమగు నీకవిత్వంబు మనసునకును.

26 శ్రీ వేమవరపు రామదాసు పంతులు గారు, మైలాపురము,
గ్రంథకర్తలు, B. A. B. L. చెన్నపురి హైకోర్టు వకీల్లు.

మీరు దయతో నాకంపిన "ఆంధ్రకవి ప్రశంస" యను "ఆంధ్రకవుల యపరాధములం" గూర్చిన విమర్శనమును జదివినాఁడను. మీవిమర్శనము సరసముగను యుక్తియుక్తముగను నున్నదని నాయభిప్రాయము. విమర్శనమందు, తిక్కన పోతనలను గూర్చి మీరు వ్రాసిన విషయములు నాకత్యంతానందముఁ గలుగఁజేసినవి. మీ "ఉపసంహారము" కడురమణీయముగ నున్నది.

---

27 శ్రీ శిష్టా హనుమచ్ఛాస్త్రిలు గారు, గుంటూరు.
గ్రంథకర్తలు, టవున్ హైస్కూల్ తెలుఁగుపండితులు.

తమ యాంధ్రకవి ప్రశంస యందినది. * * పుస్తకము సప్రమాణ విషయము కలదయి ప్రాచీనాంధ్రకవులయందు భక్తిగల సర్వపండితులచే స్తవ్యమయి చక్కని ధారగలదై యున్నది. * * మీరు చేయునిట్టి సత్ప్రయత్నములు పరిపూర్ణ యశోదాయకములగుఁగాక * * *

28 శ్రీ జయంతి రామయ్య పంతులు గారు, ముక్త్యేశ్వరము.
భాషాభిమానులు, B. A. B. L., పెన్షన్డ్ డెప్యూటీ కలెక్టరులు.

మీరంపిన "ఆంధ్రకవిప్రశంస" పద్యములు మిక్కిలి కుతూహలముతోఁ జదివి యానందించినాఁడను. రామకృష్ణకవుల పద్యముల గుణాగుణము లెట్లున్నను ఆంధ్రలోకమునకెల్ల పూర్వకవులయందున్న గౌరవము హెచ్చుగుటకుఁ గారణములగుటచే నాపద్యములు లోకోపకారకములే యయినవని యూహింపవలసియున్నది గదా!

---

29 శ్రీ కేతవరపు వేంకటశాస్త్రులు గారు, విశాఖపట్టణము.
లండన్ మిషన్ హై స్కూల్ ప్రధానాంధ్రోపాధ్యాయులు.

తమరంపిన "ఆంధ్రకవి ప్రశంస" అను పుస్తకముఁ జదివితిని. శైలి మిగుల బాగుగానున్నది. విషయము శ్లాఘాపాత్రము. గురుతుల్యులును మహానుభావులునగు పూర్వకవీంద్రులను ధిక్కరించిన జంటకవుల తుంటరితనమును లోకమునకు వెల్లడించి తత్కవిచంద్రుల గౌరవము కాపాడిన మీయుద్యమము వందనీయమైనది.

---

30 శ్రీ హరి నాగభూషణముగారు, B. A. మచిలీపట్టణము.
గ్రంథకర్తలు, సంగీతసాహిత్యచణులు, న్యాయవాదులు.

మ॥ గుణపుంజుల్గురు దేవతానిచయభర్తృ శ్వేదశాస్త్రార్థధీ। ప్రణుతుల్లోకహితైక

శీలురు మనఃప్రాగల్భ్యవిస్తారులు । న్గణనీయుల్మనుమున్న కావ్య రచనవ్యాపాంగనానే
తృతా । చణులౌనన్నయతిక్కనాదులు, నగణ్ సాధ్యంబెయామేటులన్ ॥ గీ॥ వారినగు
వారలెదగువారెవరు? వారలగవులె?। కవులెయాదురుసత్కావ్య కాననాంతరంబులంబొచ్చి
యగ్గి నిరగులుగాలుప । కుండదండనసేయుటదండితనము ॥ గీ॥ జంటకవులెందులకొకో వా
చాటులగుచు । యాజ్యముఖులనుదుర్భావలాడినారు । దూషణంబదియనుడదిభూషణంబ
యనుడులోకంబుమెచ్చుటయరిదిసుండు॥ ఉ॥ దూరినరామకృష్ణకవి ధూర్తవతంసులనె
వ్వరేనియే । తీరున నేనిభవ్యమగు,దేటగు మాటలనూటిసదృసం । బూరెదుకల్పనాపటిమ
హూణవచోరమజాపుదక్షిణా। మూరితివాక్చమత్కృతి పిమోహముపాపెడువారిబోం
ట్లురుక్॥ ఉ॥ ధారణిలోయశంబుగను తన్మఖ'రాంధ్రకవిప్రశంస'యా। తౌరముసన్నయా
దికవి తద్జ్ఞులకావ్యములట్లతద్యశ । స్సారముగ్రోలితన్మహిమ శాత్రవకోటికిజాటిమాటి
కిన్ । శాంతులుకోవిదుల్మిగుల ప్రస్తుతిసేయగవారిసెంచుటన్॥

---

31 శ్రీముత్య సూర్యనారాయణమూర్తిశర్మగారు. కిర్లంపూడి.

ప్రబంధకర్తలు, చతుర్విధకవితానిపుణులు.

పరిపూర్ణవాత్సల్యంబున మీరంపిన యాంధ్రకవిప్రశంసంజదివి మిగులనానందించి తిని. కడుయుక్తియుక్తముగనున్నది. ఏనాటికవులైన నొక్కరొకరీతింబోవుచుందురు. కవిగవ్యస్థానమునజేరెనా లేదాయని యెంచవలయునెగాని తమకిష్టమయినచేదు వారు తినలేదనియు సకలగుణసంపూర్ణత్వము వారియందులేదనియు విమర్శించుట మాధ్యాతి మాత్సర్యము. బ్రహ్మాదులకలంఘనీయమగు కళాపూర్ణోదయమందు లోపము వెదకబోయిన వారి బుద్ధిచెప్పరానిది. ఇట్టిగ్రంథములురచింప భగవంతుడు మీకుజిరాయురారోగ్యా వకాశంబులనొసంగి రక్షించుచుండునుగాత.

32 శ్రీఓకిమర్ల అచ్యుతరావుపంతులుగారు. B A L T. నెల్లూరు.

పాఠశాలాపరీక్షాధికారులు. ట్రైనింగ్‌స్కూల్ హెడ్‌మాస్టర్లు.

తామంపిసచిన్నగ్రంథముజదివి చాలసంతసించితిని. అందలికవిప్రశంస సరసము గను లలితపదకలితముగనున్నది. రామకృష్ణకవులచే ప్రాచీనకవులుపొందిన నిర్హేతుక దూషణమీ ప్రత్యుత్తరముచే గొంతవట్టుపరిహరింపబడినదని తలంచుచున్నాను. కా ర్యాంతరనిమగ్నుడనై యింతకంటెహెచ్చుగ వ్రాయలేమికిక్షమింపవేడెద. * * *

33 శ్రీపెద్దిభట్ల వీరయ్యపంతులుగారు. B A B L బెజవాడ.

న్యాయవాదులు. భాషావిశారదులు.

శ్రీనాదెళ్ల పురుషోత్తమకవి పుత్త్రరత్నమగు మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి

చేరదియింపఁబడిన 'ఆంధ్రకవిప్రశంస' యను గ్రంథమును సాకల్యముగఁ జదివితిని. అపరిమితానందంబుఁ జెందితి. బాలకవియొక్క కవిత్వపటుత్వమును జూచి రామకృష్ణకవులు వీరికేయపరాధమును విధించెదరోగాని పూర్వకవిప్రశంసఁ జేయుచు నిక్కవి వ్రాసిన నిక్కములకు నొక్కరయిన నాక్షేపించుటకవకాశములేదు. పోతనామాత్యుని గుఱించి వ్రాయఁబడిన యుత్పలమాలికలోని శైలికవియొక్క పాండిత్యముం జాటుచున్నది. రామకృష్ణకవులు తలిదండ్రులవంటి పూర్వకవివరేణ్యుల నిందించుటయేగాక 'దేశభక్తి' పేరిట దానిని సమర్థింపఁ జూచుట సాహసము. * * * బాలకవియును మేధాదక్షిణామూర్తిశాస్త్రి నూత్న గ్రంథరచనకుఁ గడంగి కీర్తిమంతుఁడగుఁగాక. సర్వేశ్వరుఁడిక్కవికి నాయురారోగ్యైశ్వర్యములనొసంగుఁగాత. రామకృష్ణులును గవినాశీర్వదించెదరుగాక.

---

34 శ్రీగాదె శ్రీజగన్నాథస్వామిగారు. ఆస్కా.

గ్రంథకర్తలు. బోర్డు హైస్కూలు తెలుఁగు పండితులు.

గీ॥ మిత్రరత్నమ దయచేసి మీరలంపు । విబుధనుతిగాంచు నాంధ్రకవిప్రశంస । కృతి నిరీక్షించి మిగుల హర్షించినాఁడ । గానఁ గలుగుంజు శ్రీజగన్నాథమూర్తి ॥ గీ॥ కవుల కపరాధమనియెడి కైత సెప్పి । తనదు మత్కృతిఁ జూపంగ దిగిలిపడదు । సరససాభాసమై పర్వనకట! కంటగింపఁబడిరిర్వుర రామకృష్ణకవులు॥ ఉ॥ కానగరాకవంబనెడి కబ్బము పన్నినయట్టి వేళ్లు । గౌరవధుర్యులన్నురులఁ గానక తిట్టినయట్టిపోఁడులుం । దీరిక చాలఁ గల్మిఁ దమ తెల్వి బయల్పడనిట్టి విశ్చము । తోఁకఁ దప్పు వ్రాఁతలంగదిగి కాలము పుచ్చుట వారికొప్పదే॥ గీ॥ తమ్ము వరియించు కవితఁ గ్రంథలకు నీడ్చి । తమ్ముఁ గోరియుంచు లేని నిందలకుఁ ద్రోచి । తొంటియాంధ్రకవీంద్రులదోసఁగులెంచి । కీర్తిఁ గడియింతురే రామకృష్ణకవులు॥ క॥ పురుషోత్తమునకుఁ బుట్టుట । విరించివగుదట్టి నీవు నిజ్జుఁడనగుట ౘ । విరచించుట యిదె? యీకృతిఁ । బురాతన కవుల ఋణంబు పూర్తిగఁ దీఱె॥ * * *

35 శ్రీవేమూల రామశాస్త్రులుగారు. మచిలీపట్టణము.

వైయాకరణులు, హిందూహైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

మీరంపించిన 'ఆంధ్రకవిప్రశంస' యను గ్రంథము నాకుఁ జేరినది. ఆమూలాగ్రముగాఁ జదివితిని. ఇక్కావ్యనిర్మాత [illegible] సందర్భబంధురంబై సహృదయహృదయాహ్లాదసంధానసన్నద్ధమై [illegible] రాజిల్లుచుండు. మఱి గురునిందలి [illegible] యుక్తిపయోభిరూపమణివిస్పష్టంబైయున్నను సువిబుధానీకంబు దీనిఁ గృతజ్ఞతాభక్తి ప్రకటనము నకుఁ బునరుక్త్యాదికంబు లేదు గావున భవదుద్యమంబు సావకాశసమంజసంబుగా సంస్ఫురించుచుండునని తోఁచెడిని.

36 శ్రీబులుసు పాపయ్యశాస్త్రులుగారు. అనకాపల్లి.

బోర్డుహైస్కూలు తెలుఁగు పండితులు.

మీరుదయాపూర్వకముగాఁబంపిన "ఆంధ్రకవిప్రశంస" వందనములతోఁ గందుకొన్నాఁడను. నన్నయాదిమహాకవులను బ్రశంసించుటయు నాకవీంద్రులను బరిహసించుమాటలనుని వారించుటయుమీయుద్దేశమనిమీవాక్యములవలనస్పష్టమగుచున్నది. మీరిలపెట్టినకార్యము మిక్కిలిసమంజసమనని వారుండరు. "ఆంధ్రకవులయపగాధములను" వ్రాసినవారు విఖ్యాతులయినతిరుపతివేంకటకవులతోఁ బోరాడుటవలనఁ గొంతప్రసిద్ధులయినారు. కానిమఱియొక ప్రసిద్ధివారికున్నట్టు కనఁబడదు.** వారువ్రాసినయసమంజసోక్తులను ఖండించుటకుశ్రమపడుటమిక్కిలియవశ్యముగాఁ గనఁబడదు. * * కానివారిప్పుడు నవ్వులాటకువ్రాసితిమని తప్పుకొనఁ జూచుచున్నట్లున్నది. మీపీఠికలో, ఆవాదమును ఖండించిమంచిపనిచేసినారు.

37 శ్రీనండూరి మూర్తిరాజుపంతులుగారు. B. A. కాకినాడ.

భాషావిశారదులు. హేమబిరుదాభిరాములు.

మీకవిప్రశంసం దిలకించి యానందించితిని. శైలియును భావములును సరసములుగ నున్నయవి. అపరాధ గ్రంథకర్తల కనువగు రీతిని మీరు చక్కని సమాధానమిచ్చితిరి. వ్యాజనిందను జేయఁబోయి కేవల నిందనే చేసి లోకనిందపాలయిన యాకవిపుంగవులయెడ జాలికలుగుచున్నది. వారినిందవలనఁ గవిత్రయమునకు మఱింత వన్నె వచ్చినది. వారుమాత్రము విశ్వామిత్రులయిరి.

---

38 శ్రీ ఉప్పగ్లపల్లె రంగాచార్యులు గారు, గుత్తి.

మిషన్ హైస్కూల్ ప్రధానాంధ్రోపాధ్యాయులు.

మీరంపిన పత్రముం జూచితి * లోకమున నాంధ్రకవితకు మార్గదర్శకులగు కవిత్రయమువారిని వారికిఁ దరువాతఁ బ్రసిద్ధిఁగాంచిన పోతన శ్రీనాథుఁడు మొదలగు వారిని నన్నయాతిక్కనాదుల సమ్మతి ననుసరించుచు నవ్యభాషాపదములను బ్రయోగించి క్రొత్తమార్గమొం జూపిన యల్లసాని పెద్దనను దూషించుచుఁ దాము రచించిన కావ్యములు మాత్రమువారిఫక్కినేపోల జూచుచుండినదిచూడఁగా, తిన్నయింటికివాసములు లెక్కించినట్లును * *' తోఁచునుగాని మఱియొకటి కాదు. ఆదూషించిన కవుల విషయమై, మీయభిప్రాయము నిచ్చునట్లు * * అంతకంటె నేనెక్కువ వ్రాయఁజాలుదునా?

39 శ్రీమున్షీఉమర్ ఆలీషాగారు. పిఠాపురము.

గ్రంథకర్తలు. సంస్కృతాంధ్ర హూణయవనభాషావిశారదులు.

తమరుపంపించినపుస్తకముచేరినది. నేనూరలేక వెంటనే జవాబు వ్రాయనందులకుక్ష

దింపవలయును. మీయాంధ్రకవిప్రశంస మత్యంతవర్ణనీయము. మ॥ ఘనులౌ నాంధ్రకవీంద్రులెంచి ధిక్కారించు దుర్మార్గుడు । జ్ఞానకాంతారదవానలంబన గనీగ్రంథంబు వాచంద్రమై । దినిగాంచి యుచ్చకవిప్రసంగమున నాదేశ్యాస్యయాంభోధిచం । ద్రుని నీ దక్షిణమూర్తి శాస్త్రి నిబుధుల్ రూఢిగ బ్రశంసింపగ ॥

40 శ్రీ కేసరి వేంకట నారాయణ శాస్త్రులుగారు, రాయవేలూరు.
మహాంతు హైస్కూలు తెలుగుపండితులు.

మీచే బంపబడిన 'యాంధ్రకవి ప్రశంస' ను నేను సాంతముగ జదివితిని. ఇది యాంధ్రులకు బూర్వకవుల మహిమము నాధునిక పండితంమన్య కుకవుల నీచతను బోధించుచున్నది. పద్యముల సరణియు మృదుమధుర రీతిచే నలరారుచున్నది. * *

41 శ్రీ చెళ్లా సూర్యనారాయణ గారు, ముక్త్యాల.
శ్రీరాజావారి యాస్థానమున మేనేజరులు.

ఉ॥ నీపలు కుల్కరంబు ప్రశంసనీయము లాంధ్రకవీంద్రకోటినిం। దాపరుషోక్తులాడి పతితత్వముం జెందినవారి కూర్చి తా । లాప మొనర్చి తత్కవిలలాములకీరితి యుక్తమాక్తి భే । రీపటలాగవంబుల ధరిత్రిని మాటికి జాటితీవహో ॥ చ॥ వయసున బిన్నవయ్యు బుధవందిత సత్కవిబృందదూషణా । న్యాయమతిరోషసంజనక మర్మవిభ్రాంతవినీతచిత్తని । శ్చయసముపాశ్రయుంబడి ప్రశస్తమపాస్తకళంకవృత్తినెం । తయు గవియుగ్మమెంచుత గృతజ్ఞతమైభవదీయవాక్యముల్ ॥

---

42 శ్రీ ములుక్యాల వేంకట గోపాలరావుగారు. పిఠాపురము.
ఆంధ్రభాషావిశారదులు.

తాముదయుతో నంపిన పత్త్రమునుజదివితిని. ఆంధ్రపత్త్రికనవమసంవత్సరాది పంచికలో 'ఆంధ్రకవులయపరాధములు' అనుశీర్షికక్రింద రామకృష్ణకవులువ్రాసిన పద్యములను విమర్శించుచు దామువ్రాసిన పద్యములు మృదువుగాను సరసముగానున్నవి.

---

43 శ్రీపాలకొండ రామచంద్రశర్మగారు. యాదవగిరి.
గ్రంథకర్తలు. ఆదోని బోర్డు హైస్కూలు పండితులు.

చ॥ కవిహృదయంబెఱుంగక, పరిగల్భుఁడు గాక మదేమిటన్మహా । కవులకు లేనిలోపములు గల్పనసేసిరి రామకృష్ణు, లే। వివరమెఱింగినారు తమవీడిడికూతల నేబుధోత్తము । ల్చవిగొనరెత్తురైన జెడుచెట్టులువుట్టగ జేయువిత్తులౌ । నవినయవాక్యముల్ వినిమహాధరిప్రపంచమునందునన్లు "లౌ । నవునివి" యంచు భ్రాంతిగొని యక్కడనిక్కడవిత్త

జోకము । స్వవిశతపాతమైతగు భద్ర చి'తాంధ్రకవిప్రశంస'కా । కవులకుఁ గంఠపాశము యికట్టెను గొంతులనాంధ్రసోదరా!

---

44 శ్రీ కలువలపల్లి రంగనాథశాస్త్రులుగారు. ఏలూరు.

గ్రంథకర్తలు, సంస్కృతాంధ్ర పండితులు.

మ॥ ధగనాదెళ్లకులావతంసమయి మేధాదక్షిణామూర్తి స । త్కరుణాపాంగవిలోకనాత్తకవితాకౌశల్యుఁడై, యుద్భట । ప్రగరామాయణ ముఖ్యకావ్యములు, విద్వద్గణ్యముల్ వ్రాసి । స్థిరకీర్తిం గను పూరుషోత్తమకవి శ్రేష్ఠుం డనిచుం గదా॥ గీ॥ అట్టి సుకవికిఁ గూరిమిపట్టి యగుచు । పురాణవిద్య యనేక్ష్యము నార్యలెన్నఁ । గవిత రచియించు నిపుణిమఁ గాంచి వెలయు । బుధనిధేయుండు దక్షిణామూర్తిశాస్త్రి॥ మ॥ అతఁ డీ 'యాంధ్రకవిప్రశంస' బుధులాహా యంచు వేమాఱు మె । చ్చ్ తగం దగన్ గణించు రీతి రచియించె న్వేలుపుల్లోవలెనం । స్తుతికిం బాత్రములైన సత్కవుల ధూర్తుల్ క్రేఁగి గర్హించిన । స్మృతియుం తుల్వనిసైఁతు రే? తివిరితన్ మాత్స్యంబు వారింప రే?॥ తే॥ క॥ పురుషోత్తముఁ డను పేరం । బరఁగి ప్రవర్తించు తండ్రి పగిదిం దానుం । బురుషోత్తముఁ డను పేరం । బరువడి గడియింపఁ జాలు వాఁ డితఁ డౌరా!॥ 4 మ॥ తనసాజంపుఁ గవిత్వసంపదను విద్వాంసుల్ నుతింపన్ వినూ । తనశైలిన్ రసప్రబంధములు మేధాదక్షిణామూర్తిశాస్త్రిని కామప్రతిభన్ రచించి, కడు వాసింగాంచుచున్నా డనువ । ర్తనమున్ వీడక చంద్రశేఖరు కృపన్ ధాత్రిం బ్రవర్ధిల్లుత న్॥ 5॥

---

45 శ్రీ చింతలపల్లి నరసింహశాస్త్రులుగారు. బళ్ళారి.

హైస్కూలు తెలుఁగు పండితులు.

తాము దయతో నంపిన 'ఆంధ్రకవిప్రశంస' అను పుస్తకము చేరినది. నామిత్రులును నేనును సాంతముగఁ జదివి కడు సంతసించితిమి. తామొనర్చిన యీ కవిప్రశంస యెంతయు సముచిత భంగిని " మక్కకాటు * * సరిపోయిన" దన్నట్లున్నదని నేనును నామిత్రులును భావించుచున్నారము. ఇట్టి సాహసివయులు కొందఱుండినం గాని వదరుబోతుల విజృంభణము తగ్గదని యెన్నుచున్నాఁడను. ఎల్లప్పటికి నీ దమకు దైవమిట్టి నిష్పాక్షిక బుద్ధిని బ్రసాదించుఁగాక యని ప్రార్థించుచున్నాఁడను.

46 శ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రులుగారు. జానపాడు.

గ్రంథకర్తలు. అభినవసరస్వతీ పత్రికాధిపతులు.

"ఆంధ్రకవిప్రశంస" యని 'యాంధ్రకవుల యపరాధము' లను గూర్చి మీరు చేసిన విమర్శమును సమగ్రముగా రెండుపర్యాయములు చదివితిని. అందలి పద్యము లాంధ్రకవ్యపరాధలేఖకులకుఁ జెంపపెట్టులు గానున్న వనుటకు సంశయము లేదు. నెత్తిని గొఱవిని గ్రిందఁ దడిగుడ్డను బెట్టిన రీతిని మఱల నాంధ్రకపథకర్తాగ్రేసరులమని వ్రాసికొను వారి వాక్యములను విమర్శకలోని

"ప్రప్రథమమున వారిముకుటమునందలి యపరాధమే నిరసనోత్పాదకంబుగఁ గన్పట్టు" నన్న పంక్తియెంతయొప్పిన జవాబయినయ్యెడిని. ఒక్కఁడననేల? కుంటరి పద్యముల కన్నింటికిని మీపద్యములు కంటకసములయినయే కానవచ్చెడిని. శైలి సాతిశయమయి * * చక్కని రసపుష్టియు శబ్దాలంకారములును శ్లేషలును గలిగి కవికర్ణరసాయనంబై యలరారెడిని. తఱచు ప్రాచీనుల పోకడలు గానవచ్చెడిని * * * ప్రౌఢములగు రసవత్ప్రబంధముల మీరు వ్రాయఁగలరని నాయభిప్రాయము.

47 శ్రీ శిష్ట్లా నరసింహశాస్త్రులుగారు, బందరు.

వేదాంతులు, నోబుల్ కాలేజియందలి సహాయపండితులు.

శ్లో॥ శ్రీనాదెళ్ల ఘనాన్వవాయ విబుధా శ్రీరాద్యదీక్షాన్వహో । కావ్యాఖ్యాన్యసమగ్ర నిర్మలగుణ శ్రీదక్షిణా స్యాభిధ । శ్రీమత్త్వత్కృతికావ్యజాలమఖిలం చాద్యాత్ర మావిస్తరాత్ । తత్రాస్తే రసవత్వమాశు కవితా సైపుణ్య మూర్జస్వలమ్ ॥ శ్లో॥ కవీనాం కీర్తిర్వ్యాసుగవచసి చాంధ్ర్యా మధిగతా । నతేషాచాం భూమిర్భవ సరసవాచాంచసుధియాం । మహచ్ఛ్లాఘాపాత్రం తవకవన మాంధ్ర్యాం పరిగతమ్ । గుణైః సైస్తైర్యుక్తం మృదు మధుర శయ్యాసులలితమ్॥

మిత్రులారా!

తే॥ కాగితాలిప్డు కఱవైన కారణమున । నింకవచ్చెడివన్ని ముద్రింపమికిని ।
నన్నుమన్నింపుఁడత్యాకాంక్షనిన్న । మాదిరికిఁ జాలవా? బుద్ధిమంతులకును ॥

ఉ॥ పండితుఁడైనవాఁడుఁ గవివాచ్యుఁడె పండితువల్కకుండుఁ జె ।
ప్పండిక "దేశభక్తి" యని పొసఁగచేసిన లాఘవమేమి? యాం ।
ధ్రుండెవఁడేని మీరచన ధోరణిఁ జూచిన సైఁపఁజేర్చునే ? ।
పొండికఁ దోఁచితోఁపకయపో రచియించిరి గాక మీరలున్ ॥

శా॥ అవ్యాజోల్లసితేని మంగళి' గతిన్ప్రారంభముం జేసి క ।
ర్తవ్యం బిద్దియకృత్య మిద్దియను చింతన్బాసి భాషాగుణుల్ ।
రవ్యజ్ఞారి సమాన సుస్థిర యశః ప్రాగల్భ్య కావ్యాజులో ।
కవ్యుత్తంసులఁ దూలనాడిరి యీ లోకంబందెటన్గంటిమే ? ॥

శా॥ నవ్యంబై యిటు మీరు వ్రాసిత బయటఁబడ్డంతనే యద్ది దే ।
శవ్యాప్తంబయి యాంధ్రలోకమున దూష్యంబాటచే దేశభ ।
క్తి వ్యాఖ్యాతల కాటకన్న నది సంక్షేపించి యిప్పైన సం ।
స్తవ్యంబౌనొకలోప్రవమెట్టి తమ పశ్చాత్తాపముం దెల్పుఁడీ ॥

తే॥ ఒప్పుకొందముగాక వ్యాజోక్తులవని । కాని బిరుదము లవిపోవఁగఁబఱచెదీ ।
ఘనులమిథ్యాపరాధములనఁగఁదగదు । 'కవిత' మీకింక సద్బుద్ధిఁ గఱపుఁగాత ॥

ఆంధ్రకవిప్రశంస.

విధాతయొక సోదరభావమునను మన కవులకుఁ గల 'స్వాతంత్ర్యము' నను నాయీ చెప్పిన మాటలకాగ్రహింపకుఁడు. పొరపాటు మనుష్యధర్మము. "బుద్ధిః కర్మానుసారిణీ" యనునట్లది తత్తత్కాలానుసరణమ్ముగ నేర్పడుచుండును. కాని, తప్పు తెలుపఁబడినప్పుడైన సవరించికొనుట మేలుగాని దానినే పోషించికొనఁజూచిన నది ద్విగుణమగుఁగదా!

ఇఁక మీ 'యపరాధములు' మిగిలిన లోకమునకేల్లున్నవి వాచే 'కవిప్రశంస' యొనర్పించిదాన స్వాస్థ్యముఁ గూర్చుట నాకుమాత్రమెంతయు నుపకారకము లేయయ్యెను. కావున, నేను మీయెడఁ గృతజ్ఞుఁడనై మీకుఁ దగిన ప్రత్యుపకార మొనర్పనెంచి కించిద్ధనవ్యయమునకైన నోర్చి మీపద్యములపై నాంధ్రభాషా వ్యాపకముగల జిల్లాలన్నిటినుండియు నన్ని తెగల ప్రసిద్ధవేత్తలయొక్కయు సదభిప్రాయములు సంపాదింపఁజూచి మీయెడ నొక్కఁడైన ననుకూలాభిప్రాయము రాకపోఁగా మీయపూర్వాపరాధము లెందఱెందఱికెంతెంత "హృదయభార" కారకములయ్యెనో వెలువరింపఁబడఁదుదకుఁ గొన్ని వదలి నాకందిన క్రమమున గీర్ముఖముగనైనఁ గొన్ని మీకగపఱచితిఁగదా! గుణాగుణ నిర్ణయదక్షులు పండితులేకదా! ఇట్టిదిద్దేశవిద్వన్మణులందఱును మనకు విరోధులు కారుగదా! భవ 'త్ప్రతిపక్షు' వ్యాఖ్యానుగంతలుమగా నేరుగదా! 'పరప్రత్యయనేయబుద్ధి' ప్రేరితత్వమిట్టి మహనీయులకారోపించుటకన్న మౌఢ్యము వేఱుండదుగదా! మఱియు నిట్టిమహామహులఁజూపోపనివారని యనను రాదుగదా! కావున నేమనికొందము? మీ వ్రాఁతలోని గోప్యార్థమగమ్య గోచరమై యదిలోకమంతకును విరుద్ధార్థబోధకము కానోపు. అట్టియప్పుడు పండితులకుఁగూడ 'భ్రాంతచిత్తత' నాపాదింపసాహసింపరేనది 'యశక్తదుర్జనత్వ'మనిపించుకొనవలసివచ్చునేమో! 'లోకమెల్ల మూయమూఁకుడు లేదుగదా!' కాఁబట్టియిట్టి 'స్వయంకృతాపరాధ' జనితాపకీర్తిని మాపుకొనఁదలంతురే నందఱకు మీహృదయము సుగమమగునట్లో నాఁజాలనందులకైన మీపశ్చాత్తాపముం దెల్పినఁ దెల్పనగుఁగాని యిట్టి దేశప్రాతికూల్య సంపాదకులగు మీరు 'దేశభక్తి' యనియెట్టి 'వ్యాఖ్య' వ్రాసిననింక నాందోళనమెచ్చగునే కాని 'శాంతి' యెంతమాత్రమును బొసఁగనేరదని స్నేహభావమునఁ దెల్పుచున్నాఁడను.

మఱియొకమనవి. ఇందుఁ గొందఱియుత్ప్రేక్షులకే నర్హుఁడను గాకయు వారికి నాయెడఁ గల్గినవాత్సల్యమునకు మాత్రము సంతసించి వాని నాశీస్సులుగనే కృతజ్ఞతాభివందనపురస్సరముగఁ బరిగ్రహించితినే కాని వేఱుకాదు. కావున, వానిని స్వోత్కర్షోద్ఘాటనోద్దిష్టములుగాఁ బరిగణింపకుఁడు. నేనేమిచేయఁగలను. వారినట్లట్లు వ్రాయుమని బలవంతపెట్టితినా? బలవంతమునసైన వ్రాయుదురా? అయినను గొంతకొంత వదల నేవదలితినాయె. కాని, అన్నలారా! 'డబ్బుపెట్టి తద్దినము కొని తెచ్చికొనునట్లు' లేనిపోనిపాపకర్మములు తెచ్చిపెట్టుకొని మీరిట్లందఱిదూషణములకుఁ బాత్రులగుచున్నందులకు మాత్రము మేనెంతయుఁ జింతిల్లుచున్నాఁడను. పోనిండు. 'గతజలసేతుబంధన' మేమిటికి? ఇంకనైననిట్టి 'యప్రస్తుతప్రశంస' లతోడనే కాలముపుచ్చక మీ 'కవిత' ను 'గృతజ్ఞతాప్రకటనార్థ' మే 'యుపయుక్తపఱచితిరని లోకము మెచ్చఁదగు సత్కృతులకుఁదొడంగి మీరును బండితకవిరాశిః పాత్రులరై మిమ్ముఁ బోషించు శ్రీశ్రీపిఠాపురాధీశ్వరుల శాశ్వతకీర్తికిఁగూడ వన్నెపెట్టుటకై ప్రయత్నించెదరుగాక! చిత్తగింపుఁడు.

నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి.

13257